RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్

ప్రజల గొంతుక - నిజం కోసం..

ఆఫ్ ప్రజలు

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | ఆదివారం, జూన్ 7, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 49 | పేజీలు: 8 | వెల : రూ.1



**ఎస్ఐఆర్ ప్రక్రియ**

యాక్టివ్
అవుతున్న బూత్ లెవల్ కమిటీలు



## ఎయిర్ పోర్టుకు
# ట్రాఫిక్ ఫ్రీ జర్నీ

హైదరాబాద్, జూన్ 6, (వాయిస్‌టుడే) : తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌లో మరో భారీ ఫ్లై ఓవర్‌కు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వైపు ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెడుతూ.. కాటేదాన్ టు శంషాబాద్ రోడ్ వయా మైలార్‌దేవ్‌పల్లి ఫ్లై ఓవర్‌ను ప్లాన్ చేసింది. మొత్తం రూ.189.68 కోట్లతో ఏజెన్సీ ఎంపికకు ఆమోదం తెలిపారు. త్వరలోనే ఈ కొత్త ఫ్లై ఓవర్ పనులు ప్రారంభించే అవకాశం ఉంది అంటున్నారు.హైదరాబాద్ శరవేగంగా అభివృద్ధి చెందుతోంది.. అందుకు తగిన విధంగా మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం దృష్టిసారించింది. ముఖ్యంగా నగరంలో రోజు, రోజుకు ట్రాఫిక్ సమస్యలు పెరిగిపోతున్నాయి. భాగ్యనగరంలో వాహనదారులకు ఇబ్బందులు లేకుండా ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, స్కైవేలను నిర్మిస్తున్నారు. తాజాగా తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌లో మరో కొత్త ఫ్లైఓవర్ (బై డైరెక్షనల్ గ్రేడ్ సెపరేటర్) నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. కాటేదాన్ టు శంషాబాద్ రోడ్ వయా మైలార్‌దేవ్‌పల్లి మీదుగా ఆరు లేన్ల ఈ ఫ్లైఓవర్ప్లాన్ చేసింది. మొత్తం రూ. 189.68 కోట్ల అంచనా వ్యయంతో టెండర్ ప్రక్రియ పూర్తికాగా.. తాజాగా ఏజెన్సీ ఎంపికకు ఆమోదం తెలిపారు. ఈ మేరకు తెలంగాణ మున్సిపల్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.తెలంగాణ ప్రభుత్వం

(మిగతా 2వ పేజీలో)


# ఆగని జాగీర్ లొల్లి



హైదరాబాద్, జూన్ 6, (వాయిస్ టుడే ) : చిలికి చిలికి గాలివానలా మారిందన్న మాటకు తగ్గట్లే ప్రస్తుతం తెలంగాణ రాజకీయాలు మొదలయ్యాయి.తాజాగా తెలంగాణ సెంటిమెంట్ ను పెద్ద ఎత్తున రాజేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో భాగంగానే పలు రాజకీయ పార్టీలు ఎవరికి వారు గళాన్ని విప్పుతున్నారు. ఈ సందర్భంలోనే జనసేన గచ్చిబౌలిలో రెండు వేల మందితో సభను నిర్వహించాలని భావించిన జనసేనాని అందుకు తగ్గట్లే పోలీసు పర్మిషన్ కోసం ప్రయత్నించటం.. అందుకు పోలీసులు నో చెప్పటం తెలిసిందే. కోర్టు సైతం సానుకూలంగా స్పందించని నేపథ్యంలో.. తన ఇంటి వద్దే మీడియా భేటీ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎవరబ్బ జాగీర్ కాదంటూ గళం విప్పారు. దీనికి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. మిస్టర్ పవన్ కల్యాణ్.. తెలంగాణ తమ జాగీర్ అని.. ఇంకెవరిది కాదని తేల్చేశారు. పవన్ నోటి నుంచి వచ్చిన జాగీర్ మాటపై అభ్యంతరం వ్యక్తం చేయటం తెలిసిందే. తాజాగా బీఆర్ఎస్ ముఖ్యనేత కేటీఆర్ సైతం పవన్ వ్యాఖ్యల్ని వ్యతిరేకించారు. ఇదంతా ఓకే అనుకునే వేళలో.. కొన్ని సందేహాలు

(మిగతా 2వ పేజీలో)

## చంద్రబాబుతో రేవంత్‌రెడ్డి
# కుమ్మక్కయ్యారు: హరీశ్



హైదరాబాద్, జూన్ 6 : పాలమూరు ప్రాజెక్టు సందర్శనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన విమర్శలకు బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు గట్టి కౌంటర్ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డివి "మతిలేని మాటలు" అంటూ ఆయన తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు.బీఆర్ఎస్ చేపట్టబోయే పాదయాత్ర భయంతోనే సీఎం రేవంత్ రెడ్డికి నిద్ర కరువైందని, సాగునీటి ప్రాజెక్టులపై తమను విమర్శించే నైతిక హక్కు ఆయనకు లేదని స్పష్టం చేశారు. "అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు దాటుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పాలమూరుకు చేసిందేమీ లేదు. సీఎం రేవంత్ రెడ్డి ఏపీ సీఎం చంద్రబాబుతో కుమ్మక్కై తెలంగాణకు తీవ్ర ద్రోహం చేస్తున్నారు. అందుకే ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్ 75 శాతం కృష్ణా నీటిని వాడుకుంటే, తెలంగాణ కేవలం 25 శాతానికే పరిమితమైంది" అని హరీశ్ రావు ఆరోపించారు.ఈ వైఫల్యానికి గానూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో పాలమూరు పరిధిలో 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించామని గుర్తుచేశారు. పాలమూరు రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా మోసం చేసిందని, రాబోయే రోజుల్లో కొడంగల్‌లో రేవంత్ రెడ్డిని మళ్లీ ఓడించి, పాలమూరు గడ్డపై గులాబీ జెండా ఎగరేస్తామని హరీశ్ రావు ధీమా వ్యక్తం చేశారు.

### ఏపీతో చర్చలు ల్లేవు

పాలమూరు ప్రాజెక్టు సందర్శన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృష్ణా, గోదావరి జలాల పంపకాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో చర్చలు జరుగుతున్నాయని, త్వరలోనే తెలంగాణ ప్రజలకు శుభవార్త చెబుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే, ఏపీతో చర్చలు జరిపినా

(మిగతా 2వ పేజీలో)




# ఎయిర్ పోర్టుకు ట్రాఫిక్ ఫ్రీ జర్నీ

హెచ్-సిటీ (హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ ట్రాన్స్‌ఫర్మేటీవ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్)లో భాగంగా ప్రధాన జంక్షన్లలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వాహనాల రాకపోకలు సాగించేలా ఈ నిర్ణయం తీసుకుంది. కాటేదాన్, మైలార్‌దేవ్‌పల్లి ప్రాంతంలో వాహనదారులకు ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌వైపు రాకపోకలు సాగించేవారితో పాటుగా, స్థానికంగా ఉండే ట్రాఫిక్‌తో పాటుగా పరిశ్రమలు, వ్యాపార సంస్థలు ఉన్నాయి. ఈ కారణంగానే తరచూ ట్రాఫిక్ సమస్యలు తప్పడం లేదు. ఈ సమస్యను పరిష్కరించేందుకు.. ట్రాఫిక్ ఫ్రీ జర్నీ కోసం ఈ వంతెన ప్లాన్ చేశారు. ఈ ఫ్లైఓవర్ నిర్మాణానికి మొత్తం రూ.189.68 కోట్లతో మూడు జంక్షన్‌ల దగ్గర సిగ్నల్ ఫ్రీ జర్నీ కోసం బ్రిడ్జిని ప్రతిపాదించారు. ఈ వంతెనకు సంబంధించిన టెండర్ విషయానికి వస్తే.. కేఎన్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ లిమిటెడ్‌ను ఎంపిక చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. మరో రెండు కాంట్రాక్ట్ సంస్థలు కూడా బిడ్‌లు దాఖలు చేయగా.. అంచనా కంటే ఎక్కువ కోట్ చేశాయి. కేఎన్ఆర్ కాంట్రాక్ట్ సంస్థ మాత్రం 189.68 కోట్లు (4.71 శాతం) కోడ్ చేసింది. అధికారులు టెక్నాలజీతో పాటుగా ప్రైస్ బిడ్‌ను పరిశీలించారు.. ఆ వివరాలను జీహెచ్ఎంసీ మున్సిపల్ శాఖకు పంపించింది. అనంతరం ఎల్-1 బిడ్డర్‌గా ఉన్న కేఎన్ఆర్ సంస్థను ఎంపిక చేస్తూ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఈ మేరకు వెంతన నిర్మాణ పనులు ప్రారంభించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. హైదరాబాద్ సిటీలోని అన్ని ప్రాంతాల నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు నిత్యం వేలాదిమంది రాకపోకలు సాగిస్తుంటారు.. వారికి ఊరట దక్కనుంది. అలాగే ఫలక్‌నుమా, బహదూర్‌పురా, బండ్లగూడ, చాంద్రాయణగుట్టతో సహా పలు ప్రాంతాలవారికి



వినామాశ్రయానికి రాకపోకలు సులువు కానున్నాయి. ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు ఉండవని చెబుతున్నారు. ఇప్పటికే కేబీఆర్ పార్కు జంక్షన్, ఫాక్స్ సాగర్ బ్రిడ్జి, గచ్చిబౌలి ఐఐఐటీ జంక్షన్ ఏరియాల్లో బ్రిడ్జిల నిర్మాణం ప్రారంభించారు. వీటితో పాటుగా పంజాగుట్టలోని ఎన్ఎఫ్‌సీఎల్ జంక్షన్, అల్వీన్ కాలనీ, రసూల్‌పుర జంక్షన్ల దగ్గర కూడా ఫ్లై ఓవర్ల నిర్మాణానికి కసరత్తు జరుగుతోంది.

# ఎస్ఐఆర్ ప్రక్రియ...

## యాక్టివ్ అవుతున్న బూత్ లెవల్ కమిటీలు



హైదరాబాద్, విజయవాడ, జూన్ 5 : భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో అత్యంత హాట్ టాపిక్‌గా మారింది. ఈ ప్రక్రియ ప్రారంభం కావడంతోనే అధికార, ప్రతిపక్ష పార్టీలన్నీ తీవ్ర అప్రమత్తమయ్యాయి. తమ సానుభూతిపరుల ఓట్లు ఎక్కడైనా గంపగుత్తగా తొలగిపోతాయేమోననే భయంతో అన్ని రాజకీయ పార్టీలు క్షేత్రస్థాయిలో తమ బూత్ లెవెల్ ఏజెంట్ల ను రంగంలోకి దించాయి. ఎన్నికల సంఘం సాధారణంగా ప్రతి ఏటా ఓటర్ల జాబితా సవరణ చేపడుతుంది. కానీ, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అనేది చాలా ప్రత్యేకమైనది. ఈ ప్రక్రియలో బూత్ లెవెల్ అధికారులు నేరుగా ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారు. ఒకే ఇంట్లో పదుల సంఖ్యలో ఓట్లు ఉండటం, చనిపోయిన వారి ఓట్లు, శాశ్వతంగా వలస వెళ్లిన వారి ఓట్లు, ఒకే ఓటరుకు రెండు మూడు చోట్ల ఉన్న డబుల్ ఓట్లను గుర్తించి జాబితా నుండి పూర్తిగా తొలగిస్తారు. అలాగే అర్హులైన కొత్త ఓటర్లను చేర్చుతారు. రాజకీయ పార్టీలకు ఈ ప్రక్రియ ఒక పెద్ద పరీక్ష లాంటిది. ఒక నియోజకవర్గంలో గెలుపోటములను కొన్ని వందల లేదా వేల ఓట్లు నిర్ణయిస్తుంటాయి. ఈ తీవ్రమైన ఇంటెన్సివ్ రివిజన్ సమయంలో.. స్థానిక అధికారులు పొరపాటునో లేదా ఏకపక్షంగానో తమ పార్టీ సానుభూతిపరుల ఓట్లను వలస వెళ్లారు లేదా చిరునామా లేదు అనే నెపంతో తొలగిస్తే.. ఆ నష్టం పూడ్చలేనిది అవుతుంది. అందుకే ఓట్లు తగ్గిపోకూడదని, తమ క్యాడర్ ఓట్లు గల్లంతు కాకూడదని పార్టీలు విపరీతమైన టెన్షన్ పడుతుంటాయి. ఈ పరిస్థితిని తట్టుకోవడానికి ప్రతి పార్టీ తమ బూత్ లెవెల్ ఏజెంట్ల ను అప్రమత్తం చేస్తున్నాయి. ప్రభుత్వ బూత్ లెవెల్ అధికారి ఇంటింటికీ తిరిగేటప్పుడు.. ఈ పార్టీ బీఎల్ఏలు కూడా వారితో పాటు తిరిగి, ఏ ఒక్క సానుభూతిపరుడి ఓటు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా కాపలా కాస్తారు. ఒకవేళ ప్రతిపక్ష ఓటర్ల వివరాల్లో ఏవైనా తప్పులుంటే చనిపోయిన వారివి, డబుల్ ఓట్లు వాటిని తొలగించాలంటూ ఫామ్-7 ద్వారా అధికారులపై ఒత్తిడి తెస్తుంటారు. డిజిటల్ డేటా ద్వారా ఈ ప్రక్రియను పార్టీల ఐటీ విభాగాలు కూడా నిశితంగా గమనిస్తున్నాయి. సాంకేతికంగా ఓటు పోతే మళ్లీ చేర్పించుకోవడానికి ఫామ్-6 ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం ఎప్పుడూ ఉంటుంది. కానీ, ప్రాక్టికల్‌గా అది చాలా కష్టతరమైన ప్రక్రియ. ఒకసారి ఇంటెన్సివ్ రివిజన్ పూర్తయి, ఫైనల్ రోల్ విడుదలయ్యాక.. మళ్లీ ఓటు చేర్పించాలంటే సదరు ఓటరు వ్యక్తిగతంగా ఆసక్తి చూపించాలి. సాధారణంగా సాధారణ ఓటర్లు అంత శ్రద్ధ తీసుకోరు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే సమయానికి వేలాది మంది ఓట్లు పోయాయని గ్రహించినా.. అప్పటికప్పుడు లక్షలాది ఓట్లను తిరిగి చేర్పించడం ఏ రాజకీయ పార్టీకైనా అసాధ్యమైన టాస్క్. అందుకే నివారణే మేలు అన్నట్లు ముందే అలర్ట్ అవుతారు. ఇక్కడ అసలు ట్విస్ట్ ఉంది. సిద్ధాంతపరంగా స్వచ్ఛమైన ఓటర్ల జాబితా కావాలని అన్ని పార్టీలు పైకి చెప్తాయి. కానీ, క్షేత్రస్థాయి ప్రాక్టికల్ రాజకీయాల్లో ఏ పార్టీకి కూడా వంద శాతం క్లీన్ లిస్ట్ ఇష్టం ఉండదు. ఎందుకంటే, ప్రతి నియోజకవర్గంలోనూ దొంగ ఓట్లు , డబుల్ ఓట్లు లేదా చనిపోయిన వారి ఓట్లు తమకు అనుకూలంగా పోల్ అవుతాయని స్థానిక లీడర్లు నమ్ముతారు. తమకు అనుకూలమైన దొంగ ఓట్లను కాపాడుకుంటూ.. ప్రత్యర్థి పార్టీకి చెందిన నకిలీ ఓట్లను తొలగించాలనే ద్వంద్వ నీతి ని అన్ని పార్టీలు అవలంబిస్తుంటాయి. ఓటర్ల జాబితా అనేది ప్రజాస్వామ్యానికి పునాది. ఈ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ద్వారా ఎన్నికల సంఘం నకిలీ ఓట్లకు గండి కొట్టాలని చూస్తుంటే.. రాజకీయ పార్టీలు మాత్రం తమ ఓటు బ్యాంకు చెదరకుండా చూసుకునే వ్యూహాల్లో మునిగిపోయాయి. ఈ ప్రక్రియ ముగిసేసరికి ఏ పార్టీ తన బూత్ స్థాయి యంత్రాంగాన్ని సమర్థవంతంగా వాడుకుంటుందో.. ఆ పార్టీ రాబోయే ఎన్నికల్లో ఖచ్చితంగా ముందంజలో ఉంటుంది.

# మద్యం కేసులో జగన్‌కు నోటీసులు



చిత్తూరు, జూన్ 6, (వాయిస్ టుడే ) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో త్వరలోనే సంచలనం చోటు చేసుకోనంది. మద్య కుంభకోణం దర్యాప్తు చేస్తున్న ఈడీ అధికారులు వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు నోటీసులు ఇవ్వబోతున్నారని ప్రచారం జరుగుతోంది. ఇన్నాళ్లు గత ప్రభుత్వంలో కీలక పాత్ర పోషించిన వారి చుట్టూ తిరిగిన దర్యాప్తు ఇప్పుడు అంతి లబ్ధిదారులను గుర్తించే దిశగా సాగుతోందని టాక్ నడుస్తోంది. ఇప్పటికే కీలక ఆధారాలు సేకరించిన అధికారులు ఇప్పుడు జగన్ పాత్రపై విచారించేందుకు రెడీ అయ్యారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ కేసులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ అభియోగాలు ఆధారంగా ఈడీ అధికారులు కూడా వందల మందిని విచారించారు. బండిళ్ల కొద్ది సమాచారాన్ని సేకరించారు. వాటి ఆధారంగా కేసు దర్యాప్తును ముగించాలనే ఆలోచనలో ఉన్నారు. అందుకే ఇప్పటి వరకు లభించిన సాక్ష్యాలు, ఆధారాలను బట్టి కీలక వ్యక్తులను విచారిస్తారని తెలుస్తోంది. అందులో భాగంగానే త్వరలోనే జగన్‌కు నోటీసులు ఇచ్చి విచారణకు పిలుస్తారని అధికార వర్గాల్లో చర్చ నడుస్తోంది. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త మద్యం పాలసీ తీసుకొచ్చింది. రేట్లు పెంచి మద్యం వినియోగం తగ్గిస్తామని చెప్పిన వైఎస్ జగన్ కొత్త పాలసీతో ఆ పని చేస్తామన్నారు. అయితే ఇష్టం వచ్చినట్టు రేట్లు పెంచారు. ఇలా పెంచడం వెనుక వ్యక్తిగత లబ్ధి ఉందని కూటమి ప్రభుత్వం ఆరోపిస్తూ వచ్చింది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత దర్యాప్తునకు ఆదేశించింది. ప్రత్యేకంగా సిట్ ఏర్పాటు చేసింది. అధికారంలోకి వచ్చిన మొదట్లో వైసీపీ ప్రభుత్వ పెద్దలు ఇష్టం వచ్చినట్టు రేట్లు పెంచారు. దీని వల్ల మద్యం విక్రయాలు భారీగా పడిపోయాయి. ప్రభుత్వ ఆదాయం కూడా తగ్గిపోయింది. అయితే మళ్లీ మద్యంపై ధరలు తగ్గించారు. దీంతో ఒక్కసారిగా విక్రయాలు పెరిగాయి. ఇలా చేయడంలో ఆర్థిక లావాదేవీలు ఉన్నాయనే ఆరోపణలు మొదటి నుంచి ఉన్నాయి. ఇలా భారీగా విక్రయాలు పెంచుకునే క్రమంలో లంచాలు ఇచ్చిన బ్రాండ్స్‌ను మాత్రమే ప్రమోట్ చేశారని, మిగతా బ్రాండ్స్‌ను ప్రజలకు అందుబాటులో ఉంచలేదని ప్రధాన ఆరోపణ. ఇలా చేయడం వల్ల బ్రాండ్ల బేస్ ప్రైస్‌ను బట్టి ఒక్కో బాటిల్‌పై 150 నుంచి 600 రూపాయలు వసూలు చేసినట్టు వచ్చిన ఆరోపణలపై ఇప్పుడు దర్యాప్తు సాగుతోంది. దీనికి తోడు మద్యం దుకాణాల్లో కేవలం డిజిటల్ పేమెంట్స్‌ను అనుమతి ఇవ్వకపోవడంపై కూడా అనుమానాలు ఉన్నాయి. అందుకే కూటమి వచ్చిన వెంటనే ఈ వ్యవహారంపై సమగ్రమైన దర్యాప్తుకు ఆదేశించింది. ఈ దర్యాప్తులో రాజ్‌కసిరెడ్డి కీలకంగా వ్యవహరించినట్టు తేలింది. అతన్ని అరెస్టు చేసి విచారిస్తున్న అధికారులు, సప్లై చెయిన్‌ను పట్టుకున్నట్టు తెలుస్తోంది. ఈ మొత్తం వ్యవహారంపై సిట్ ఇప్పటికే అభియోగపత్రం దాఖలు చేసింది. అందులో సంచలన విషయాలు వెల్లడించింది. ఇప్పటి వరకు విచారణ ఎదుర్కొన్న వ్యక్తులు మిథున్ రెడ్డి, విజయసాయి రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, రాజ్ కసిరెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డి, పీ. నాగేశ్వర్ రెడ్డి 3500 కోట్ల రూపాయలు ప్రజాధనం లూటీ అయ్యిందని, అక్రమ మార్గాల్లో చెలామణి అయ్యిందని సిట్ స్పష్టం చేసింది. విదేశాలకు చేరిందని కూడా సిట్ గుర్తించింది. ఈ కేసులో హవాలా హస్తం ఉందని రావడంతో ఈడీ ఎంట్రీ ఇచ్చింది. కీలక నిందితులను, సాక్ష్యులను విచారించింది. వాటి ఆధారంగానే జగన్‌కు నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది.

# ఆపరేషన్ లోటస్ ప్రారంభం

హైదరాబాద్, జూన్ 6, (వాయిస్ టుడే ) : తెలంగాణలో బీజేపీ పుంజుకునే ప్రయత్నంలో పడింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ లను తట్టుకుని తెలంగాణలో ముందుకు రావడం అంత సులువు కాదు. అందుకే రానున్న కాలంలో బీజేపీలో కీలక నేతలను ఆ పార్టీల నుంచి చేర్చుకునే అవకాశముంది. ఇప్పటి నుంచే నియోజకవర్గాల వారీగా తెలంగాణలో బీజేపీ సర్వేలు చేయిస్తుంది. ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ గెలుపు గుర్రాలకు మాత్రమే టిక్కెట్లు ఇవ్వాలని నిర్ణయించింది. అందుకోసం అవసరమైతే ఇతర పార్టీల నేతలను కూడా ఆహ్వానించి వారికి కండువా కప్పేయాలని డిసైడ్ అయింది. దక్షిణాదిన బలపడాలనుకుంటున్న బీజేపీ తెలంగాణను లక్ష్యంగా చేసుకుంది. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో ఎలాగైనా అధికారంలోకి రావాలని భావించి పార్టీ కేంద్ర నాయకత్వం తరచూ రాష్ట్ర నాయకులతో సమావేశమవుతున్నారు. నేతలంతా సమైక్యంగా నిలిచి ఇతర పార్టీల నేతలను ఆహ్వానించేందుకు అవసరమైన స్కెచ్ లను రూపొందించాలని ఇప్పటికే రాష్ట్ర పార్టీ నేతలకు ఆదేశించినట్లు తెలిసింది. తెలంగాణలో గత శాసనసభ ఎన్నికల్లో ఎనిమిది స్థానాలను, పార్లమెంటు ఎన్నికల్లో ఎనిమిది స్థానాలను గెలుచుకున్న సంగతి తెలిసిందే. మరికొంత గట్టిగా ప్రయత్నిస్తే ఈసారి అధికారంలోకి రావడం ఖాయమని అంటున్నారు. బీఆర్ఎస్ లో కీలక నేతలను రప్పించడానికి కూడా కేంద్రం స్థాయిలో నేతలు పావులు కదుపుతున్నారన్న ప్రచారం ఇటీవల కాలంలో ఊపందుకుంది. ఇప్పటికే పార్టీ నాయకత్వంపైన, మరోసారి అధికారంలోకి వస్తామన్న నమ్మకం లేని కొందరు నేతలు బీజేపీ వైపు చూస్తున్నట్లు గుర్తించిన అధినాయకత్వం త్వరలోనే ఆపరేషన్ ను ప్రారంభించే అవకాశాలున్నాయని పార్టీ సీనియర్ నేతలు కూడా అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే కొందరు నేతలు బీజేపీ టాప్ లీడర్లతో టచ్ లోకి వెళ్లారని, అయితే సర్వే నివేదికలు వచ్చిన తర్వాత మాత్రమే వీరి చేరికలు ఉంటాయని చెబుతున్నారు. మొత్తం మీద తెలంగాణలో బీజేపీ భారీ స్కెచ్ తో ముందుకు వెళుతుంది. మరి చివరకు ఏం జరుగుతుందో చూడాలి.

### నార్త్ తెలంగాణ...

ఉత్తర తెలంగాణ జిల్లాల్లో బీజేపీ ఒక నిశ్శబ్ద విప్లవానికి తెరలేపింది. గతంలో తాము జెండా పాతిన దుబ్బాక, హుజూరాబాద్‌లతో పాటు ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల గ్రామీణ ప్రాంతాల్లో కాషాయ దళం ప్రయోగించిన హైపర్ లోకల్ గ్రౌండ్ స్ట్రాటజీ ఇప్పుడు రాష్ట్ర రాజకీయ నిపుణులను సైతం ఆశ్చర్యపరుస్తోంది. ప్రత్యర్థుల వ్యూహాలకు చిక్కకుండా, క్షేత్రస్థాయిలో ఓటు బ్యాంక్ పునాదులను కదిలించేలా బీజేపీ మాస్టర్ ప్లాన్ వేసింది. ప్రస్తుతం తెలంగాణ పల్లెల్లో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులు, స్థానిక కమిటీల నియామకాలు, పాత సివిల్ వివాదాల చుట్టూ కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య తీవ్ర ఆధిపత్య పోరు నడుస్తోంది. ఈ రెండు పార్టీల గ్రూపు తగాదాలతో విసిగిపోయిన తటస్థ ఓటర్లను, ఏ వర్గంలోనూ చేరలేక ఇబ్బంది పడుతున్న సగటు గ్రామీణ యువతను బీజేపీ చాకచక్యంగా తన వైపు తిప్పుకుంటోంది. స్థానికంగా ఎవరు గెలిచినా పాత కక్షలు తప్పవని.. అదే కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీతో నడిస్తే పొలిటికల్ ప్రొటెక్షన్ ఉంటుందని వివరిస్తోంది. బలమైన భరోసాను ఇస్తూ కాంగ్రెస్, బీఆర్ఎస్ కేడర్ నైరాశ్యాన్ని క్యాష్ చేసుకుంటోంది. పెద్దగా ప్రెస్ మీట్లు పెట్టకుండానే, ఊళ్లల్లో ప్రత్యామ్నాయ శక్తులుగా బీజేపీ స్థానిక నాయకత్వం ఎదుగుతోంది. ఉత్తర తెలంగాణ రాజకీయాలను ఎప్పుడూ కుల సమీకరణాలే శాసిస్తాయి. దీనిని పక్కాగా అర్థం చేసుకున్న కాషాయ దళం.. ఈ సారి సరికొత్త సోషల్ ఇంజనీరింగ్‌కు తెరలేపింది. ఇందులో భాగంగా క్షేత్రస్థాయిలో కింది సామాజిక వర్గాలను టార్గెట్ చేసింది. బలమైన బీసీ సామాజిక వర్గాలైన మున్నూరు కాపు, పద్మశాలి, యాదవ, గౌడ, ముదిరాజ్ సంఘాలతో ప్రత్యేకంగా సమావేశమవుతోంది. దళిత, గిరిజన ఉపకులాల స్థానిక పెద్దలతో చర్చలు జరుపుతోంది. గ్రామంలో ఐదారు కుటుంబాలను లేదా కనీసం 10 ఓట్లను ప్రభావితం చేయగల సామర్థ్యం ఉన్న ఈ కీలక వ్యక్తులను బీజేపీ నేతలు నేరుగా కలిసి మాట్లాడుతున్నారు. వారి సామాజిక సమస్యల పరిష్కారానికి తాము ఉన్నామంటూ ఒక సామాజిక అనుబంధాన్ని ముమ్మరంగా పెంచుకుంటున్నారు. ఈ మైక్రో లెవెల్ ప్లానింగ్ వల్ల పైకి ఓటర్లు సైలెంట్‌గా ఉన్నా, లోపల మాత్రం కాషాయం వైపు మొగ్గు చూపుతున్నారు. గ్రామాల్లో ఉండే యువజన సంఘాలు, డిజిటల్ నెట్‌వర్క్‌లను బీజేపీ లీడర్లు అత్యంత చాకచక్యంగా వాడుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వ పతాక స్థాయి పథకాలు, ఉపాధి అవకాశాలను వివరిస్తూ వాట్సాప్ గ్రూపుల ద్వారా విస్తృతంగా ప్రచారం సాగిస్తున్నారు. వ్యవసాయ రంగంలో స్థానిక రైతు గ్రూపులతో మమేకమవుతూ.. పంటల కొనుగోళ్లు, స్థానిక మౌలిక వసతుల లోపాలను కాంగ్రెస్, బీఆర్ఎస్ వైఫల్యాలుగా ప్రొజెక్ట్ చేయడంలో సక్సెస్ అవుతున్నారు. ఫలితంగా, యూత్ క్లబ్‌లు, రచ్చబండల దగ్గర పొలిటికల్ డిస్కషన్స్ నెమ్మదిగా బీజేపీకి అనుకూలంగా మారుతున్నాయి. ఈ నిశ్శబ్ద ఆపరేషన్ అంతా తక్షణ హడావుడి కోసం కాదు, రాబోయే సార్వత్రిక ఎన్నికల నాటికి ఉత్తర తెలంగాణను బీజేపీకి బలమైన కోటగా మార్చడమే దీని ప్రధాన లక్ష్యం. కాంగ్రెస్ అధికార బలంతో, బీఆర్ఎస్ పాత క్యాడర్ బలంతో కొట్టుకుంటుంటే.. బీజేపీ ఏకంగా ఓటు బ్యాంక్ పునాదులనే మార్చేస్తోంది. క్షేత్రస్థాయిలో కుల సంఘాల మద్దతు, తటస్థుల భరోసా తోడైతే, రాబోయే రోజుల్లో ఉత్తర తెలంగాణలో బీజేపీని ఢీకొట్టడం ప్రత్యర్థులకు అంత సులువు కాదనేది రాజకీయ విశ్లేషకుల అంచనా.

# ఆగని జాగీర్ లొల్లి

తెర మీదకు వచ్చాయి. బరాబర్.. తెలంగాణ ఎవరి జాగీర్ అనే దానికి తెలంగాణ నేపథ్యం ఉన్న నాలుగున్నర కోట్ల మందిది తెలంగాణ జాగీర్ గా పేర్కొన్నారు. అంటే.. తెలంగాణ అన్నది తెలంగాణ నేటివ్ వాళ్లదే అనే వాదనను ప్రశ్నించాల్సిన అవసరం లేదు. కాకుంటే.. ఒకే ఒక్క సమస్య తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణను వ్యతిరేకించిన గళాలు ఉండనే ఉన్నాయి. మరి.. వారిది కూడా తెలంగాణ జాగీరేనా? అన్నది ప్రశ్న. ఎందుకంటే..తెలంగాణ ఉద్యమ సమయంలో కొత్త రాష్ట్ర ఏర్పాటును సుతారం ఒప్పుకోకపోవటమే కాదు.. వ్యతిరేకిస్తూ ఓపెన్ గా మాట్లాడేసిన సీపీఎంతో పాటు మజ్లిస్ పార్టీల సంగతేంటి? ఆ పార్టీల అధినేతలు.. కీలకనేతలు.. కార్యకర్తలు.. ఇతరులు అందరూ తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించిన వారే కదా? సీపీఎం గురించి మళ్లీ ప్రస్తావించాల్సిన అవసరం లేదు.

## చంద్రబాబుతో రేవంత్‌రెడ్డి కుమ్మక్కయ్యారు: హరీశ్

రాష్ట్ర చట్టబద్ధమైన వాటాలో ఒక్క చుక్క నీటిని కూడా వదులుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తాము 'పంచాయతీ' కంటే 'పరిష్కారానికే' ప్రాధాన్యత ఇస్తామని... పాలమూరు, డిండి పెండింగ్ ప్రాజెక్టులకు క్లియరెన్స్ వస్తేనే మిగతా చర్చలు ముందుకు సాగుతాయని తేల్చి చెప్పారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పాలమూరు జిల్లా తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని సీఎం మండిపడ్డారు. గత ప్రభుత్వం కనీసం భూసేకరణ పనులను కూడా పూర్తి చేయకపోవడం వల్లే ఒక్క ఎకరాకు కూడా సాగునీరు అందించలేకపోయారని విమర్శించారు. కష్టకాలంలో కేసీఆర్‌ను ఆదుకున్న పాలమూరును అధికారంలోకి వచ్చాక ఆయన పట్టించుకోవడం మానేశారని ఆరోపించారు. వలసల జిల్లా అయిన పాలమూరును సస్యశ్యామలం చేసేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్న సీఎం.. ఈ ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యతను తానే స్వయంగా తీసుకుంటున్నట్లు హామీ ఇచ్చారు.

# మార్కెట్లో నకిలీ విత్తనాలు



అదిలాబాద్, జూన్ 6 (వాయిస్ టుడే ) : ఆరుగాలం కష్టపడి రెక్కలు ముక్కలు చేసుకుని, ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చుకుని పంటలు పండించే రైతులకు చీడ, పీడలతోనే కాదు.. రైతు సమాజానికి చీడపురుగుల్లా దాపురించిన నకిలీ విత్తన విక్రేతలతోనూ ప్రమాదం ఏర్పడింది. వీరితో జాగ్రత్తగా లేకుంటే రైతుల వ్యవసాయానికి మొదటికే మోసం వచ్చేలా పరిస్థితులున్నాయని అధికారులంటున్నారు. తమ కంపెనీ విత్తనాలు వాడితే పంట సాగులో చీడ పీడల బెడద ఉండదని, వాటి నివారణ కోసం ప్రత్యేకంగా ఎలాంటి ఎరువులు వాడాల్సిన అవసరమే రాకుండా పంటలు సాగు చేయొచ్చనే ఆశలు చూపించి అమాయక రైతులను మోసం చేసేందుకు నకిలీ విత్తన విక్రేతలు మార్కెట్ లో చొరబడ్డారు. వారిని నియంత్రించేందుకు వ్యవసాయ శాఖ చర్యలు తీసుకుంది. కొత్త కొత్త బ్రాండ్లతో రైతులకు విత్తనాలను అంట గట్టేందుకు మహారాష్ట్ర లోని కొన్ని నాసిరకం విత్తన తయారీ సంస్థల్లో తయారైన విత్తనాలను జిల్లాలో మార్కెటింగ్ కోసం తీసుకొచ్చి జిల్లాలో కొందరు సీడ్స్ షాపులకు సప్లై చేస్తునట్లు తెలుస్తోంది. ఆయా కంపెనీల ప్రతినిధులు నేరుగా అయాయక రైతులకే అమ్ముతున్నట్లు రైతులు చెబుతున్నారు. నకిలీ విత్తన విక్రేతలు మార్కెట్ లోకి వచ్చేశారు. నేరుగా రైతులకే కాకుండా విత్తనాల డీలర్లకు కూడా ఎక్కువ మొత్తంలో కమిషన్ ఆశ చూపి తమ కంపెనీలకు చెందిన విత్తనాలను ఎక్కువ మొత్తంలో మార్కెట్లో విక్రయించేలా ప్లాన్ చేస్తున్నారు. అయాయక చిన్న సన్నకారు రైతులను ఈ నకిలీ విత్తన విక్రేతలు బురిడీ కొట్టించి నకిలీ విత్తనాలను అంటగట్టే ప్రమాదం పొంచి ఉంది. ఇప్పటికే కొన్ని కంపెనీల ప్రతినిధులు తమ కంపెనీకి చెందిన బ్రాండ్ల విత్తనాల గురించి గ్రామాల్లో ప్రచారం చేస్తూ సీడ్స్ మార్కెట్ చేస్తున్నట్లు రైతులు అంటున్నారు. దీంతో అధికారులు అప్రమత్తమై నకిలీ విత్తనాల విషయంలో ఓ పక్క రైతులను చైతన్యపరుస్తూనే, మరో పక్క నకిలీ విత్తనాల నియంత్రణ కోసం వ్యవసాయ శాఖ, పోలీస్, రెవెన్యూ తదితర ప్రభుత్వ శాఖల అధికారులతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ బృందాలతో జిల్లా వ్యాప్తంగా సీడ్స్ షాపుల్లో తనిఖీలు నిర్వహిస్తోంది. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోనూ ఈ టాస్క్ ఫోర్స్ టీంలు విస్తృతంగా తిరుగుతూ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తుండటంతో సీడ్స్ షాప్ నిర్వాహకులు ఆందోళనకు గురవుతున్నారు. జిల్లాలో 455 విత్తనాలు విక్రయించే రిజిష్టర్డ్ షాప్స్ ఉన్నాయి. రైతులు ప్రతి సీజన్ లో తమకు అందుబాటులో ఉన్న షాపుల్లో రెగ్యులర్ గా వెళ్లి విత్తనాలు కొనుగోలు చేస్తున్నారు. రిజిస్ట్రార్డ్ సీడ్స్ షాపుల్లో ప్రభుత్వ నిబంధనలకు లోబడి సీడ్స్ అమ్మకాలు జరపాల్సి ఉంది. కొన్ని షాపుల్లో ఎక్కువ మొత్తంలో కమిషన్లు చెల్లించే కంపెనీలకు చెందిన బ్రాండ్లు కూడా అమ్ముతున్నారనే ఆరోపణలున్నాయి. నిబంధలను విరుద్ధంగా అమ్మాల్సిన కొత్త కంపెనీలకు చెందిన విత్తనాలను షాపుల్లో కాకుండా ఇతర రహస్య ప్రాంతాల్లో ఉంచి వాటిని కావాలనుకున్న రైతులకు అమ్ముతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే జిల్లాలో వ్యవసాయ పనుల కోసం రైతులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. వర్షాలు కురవడం ప్రారంభం కాగానే వ్యవసాయ పనులు కూడా ఊపందుకోనున్న తరుణంలో రైతులు ముందుగా విత్తనాలు కొనుగోలు చేసి సిద్ధంగా ఉంచుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా నకిలీ విత్తనాల ఏరివేతకు, వాటి నియంత్రణ కోసం ప్రత్యేకంగా ఏర్పాటైన టాస్క్ ఫోర్స్ టీంలు అన్ని సీడ్స్ షాపుల్లో విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నాయి. ఎక్కడా ఏ షాపును వదలకుండా అన్ని షాపులను ఈ బృందాలు తనిఖీలు చేస్తున్నాయి. షాపుల్లో ఎలాంటి అనుమానాస్పద ప్రొడక్ట్ కనిపించిన.. అవి నకిలీ విత్తనాలని తేలినా చట్టపరమైన చర్యలు తప్పవని, షాపు లైసెన్సు కూడా రద్దు చేసి కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరిస్తున్నారు. నకిలీ విత్తనాలు లేని జిల్లాగా రైతులు ఆరోగ్యకరమైన వ్యవసాయం చేసుకునే వాతావరణాన్ని కల్పించే దిశగా ప్రయత్నాలు చేస్తున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి వీరాస్వామి అన్నారు. నకిలీ విత్తనాల విషయంలో రైతులు జాగ్రత్తగా ఉండాలని, ప్రతి మంగళవారం రైతు వేదికల్లో ఏర్పాటు చేస్తున్న సమావేశాల్లో కూడా రైతులకు నకిలీ విత్తనాలపై ఏడీఏలు, ఏఈఓ లు అవగాహన కల్పిస్తున్నట్లు జేడీఏ తెలిపారు. అన్ని ప్రముఖ కంపెనీలకు చెందిన విత్తనాలు విక్రయించే షాపులన్నింట్లోనూ తనిఖీలు నిర్వహిస్తున్నటు తెలిపారు.



# ఓయూలో ఏఎస్ఎల్పిఏసిఓఎన్-2026 అంతర్జాతీయ సదస్సు

సికింద్రాబాద్, జూన్ 06 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ ఆడియాలజిస్టులు, స్పీచ్-లాంగ్వేజ్ పాథాలజిస్టుల అసోసియేషన్ (టిఏఎస్ఎల్పిఏ) ఆధ్వర్యంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం భాషాశాస్త్ర విభాగం, ఏవైజెఎన్ఐఎస్ హెచ్ డి-ఎస్ ఆర్ సి, సికింద్రాబాద్ సంయుక్త సహకారంతో నిర్వహిస్తున్న 6వ టి ఏఎస్ఎల్పిఏసిఓఎన్ - 2026 అంతర్జాతీయ సదస్సు ఓయూలోని ఠాగూర్ ఆడిటోరియంలో శనివారం ప్రారంభమైంది. పునరావాస శాస్త్రాల్లో తాజా పరిణామాలు, పరిశోధనలు, అంతరశాఖ సహకారంపై ఓయూ వీసీ ప్రసంగించారు. ఈ సందర్భంగా డా. రాజేందర్ టిక్కూకు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు, డా. సి.ఎస్. స్వాతికి డా. పి. హనుమంతరావు ఒరేషన్ అవార్డు, డా. దుర్గాప్రసాద్ కంటంసెట్టికి లయన్ పటాన్ ఉమ్మర్ ఖాన్ ఒరేషన్ అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా ప్రతినిధులు, పరిశోధకులు, వైద్య నిపుణులు పాల్గొన్నారు.



## సింఫనీ పార్క్ హోమ్స్ అభివృద్ధికి సంపూర్ణ సహకారం

### ఈనెల 18న నూతన దేవాలయాల నిర్మాణాలకు శంకుస్థాపన...

### పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి..

పటాన్ చెరు : జెపి కాలనీ డివిజన్ పరిధిలోని సింఫనీ పార్క్ హోమ్స్ కాలనీ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఈనెల 18వ తేదీన కాలనీ పరిధిలో సొంత నిధులతో రామాలయం, శివాలయం దేవాలయాల నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించబోతున్నట్లు తెలిపారు. శనివారం ఉదయం వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి కాలనీలో పర్యటించారు. ప్రజలతో సమావేశమై వారు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ కాలనీ పరిధిలో గల ఆరు వేల చదరపు గజాల స్థలంలో క్లబ్ హౌస్, స్విమ్మింగ్ పూల్ నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి, త్వరలో నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. రోజు రోజుకి ట్రాఫిక్ పెరుగుతున్న నేపథ్యంలో కాలనీ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం అందించేందుకు నూతనంగా కాలనీ నుండి బీహెచ్ఈఎల్ బస్ డిపో మీదగా జాతీయ రహదారి వరకు నూతన రహదారి నిర్మించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇందుకు సంబంధించి ఎలాంటి వివాదాలు తెలుత్తకుండా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు నర్రా బిక్షపతి, డిఈ కృష్ణవేణి, కాలనీ అధ్యక్షులు సత్తిరాజు సత్యారావు, కాసాల సుధాకర్, విజయ్ రాజ్, ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ రావు, రవి, తదితరులు పాల్గొన్నారు.



## ఇస్నాపూర్ మున్సిపాలిటీలోని చిట్కుల్ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

పటాన్ చెరు (వాయిస్ టుడే న్యూస్) : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఇస్నాపూర్ మున్సిపాలిటీలోని చిట్కుల్ గ్రామంలో చైర్మన్ మోట సుమలత ఆధ్వర్యంలో వార్డు సభా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మోటే సుమలత మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈరోజు చిట్కుల్ గ్రామంలోని 6వార్డులను కలుపుకొని చిట్కుల్ వార్డు కార్యాలయంలో వార్డు సభ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ సభలో ప్రధానంగా సమస్యల ప్రభుత్వ ఇళ్ల స్థలాల పట్టలు రెగ్యురేషన్ చేయడం మరియు అర్హులకు ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడం పైన చర్చించడం జరిగిందని, మొదటిది సానిటేషన్ గ్రామంలో నెలకొన్న మురుగునీరు వీధి దీపాల సమస్య, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, తడిచిత్త పొడి చెత్త, వేరు చేసే, విధానంలో గ్రామస్తులకు అవగాహన కల్పించామణి, వచ్చే వర్షాకాలంలో పల్లపు ప్రాంతలలో, ఇండ్ల మధ్య నీరు నిలవకుండ చూసుకునేలా, మరియు ఓటరు జాబితా మ్యాపింగ్, సవరణ, సెన్సెస్ పై గ్రామ ప్రజలకు సంబంధిత శాఖ అధికారులతో పూర్తి అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట కిషన్, రెవెన్యూ అధికారులు వివిధ శాఖల అధికారులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, గ్రామ ప్రజలు యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## కీబోర్డ్ స్వరాలతో గిన్నిస్ గగనాన్ని తాకిన బన్సీలాల్‌పేట్ విద్యార్థి ఎలీయెజర్

### అభినందించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని



సీకింద్రాబాద్, జూన్ 06 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రపంచస్థాయి కీబోర్డ్ సంగీత కార్యక్రమంలో సీకింద్రాబాద్ బన్సీలాల్‌పేట్‌కు చెందిన విద్యార్థి ఎం.ఎలీయెజర్ గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించాడు. హల్లెల్ మ్యూజిక్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫిబ్రవరి 2 న హైదరాబాద్‌లో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధుల సమక్షంలో నిర్వహించిన ఈ బృహత్తర కార్యక్రమంలో 22 దేశాలకు చెందిన సుమారు 2,000 మంది కీబోర్డ్ వాయిద్యకారులు గంటపాటు నిరంతరాయంగా కీబోర్డ్ వాయిస్తూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశేష ప్రతిభ కనబరిచిన 777 మంది విద్యార్థులను ప్రత్యేకంగా నిర్వాహకులు ఎంపిక చేశారు. ఎం.ప్రభీణ్ కుమార్ (పాస్టర్ హెబ్రోన్ ఫెలోషిప్) ఎం.ఎలీయెజర్ ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్నాడు. ఆయన ప్రతిభను గుర్తించి హల్లెల్ మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాపకులు అగస్టిన్ దండింగి స్వయంగా సర్టిఫికెట్ అందజేసి అభినందించారు. ఇటీవల గచ్చిబౌలిలోని మే 29 న విక్టరీ ఆడిటోరియంలో నిర్వహించిన "గిన్నిస్ అచీవర్స్ మీట్" కార్యక్రమంలో ఈ ప్రతిభావంతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎం.ఎలీయెజర్ సాధించిన విజయాన్ని పలువురు ప్రశంసించారు. ఈ సంతోషదాయకమైన సందర్భంలో భాగంగా శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి సనత్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ని వరల్డ్ గిన్నిస్ గ్రహీత విద్యార్థి తోపాటు ఆయన తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని విద్యార్థి మెడలో మెడల్ వేసి గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్ను ఆయన చేతులమీదేగా అందజేసి సత్కరించి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అవార్డు గ్రహీత తల్లిదండ్రులు ఎం. ప్రవీణ్ (పాస్టర్) ఎం. సుమతి, ఎం. రెబెకా జోయ్,ఎం. నిస్సీ డెబోరా, తోపాటు బిఆర్ఎస్ పార్టీ డివిజన్ సీనియర్ నాయకుడు జీ.డి విజయ్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఆర్.కె. భూపాల్

### ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వారికి ప్రత్యేక స్థానం...



సికింద్రాబాద్, జూన్ 06 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఆర్.కె. భూపాల్ ని నియమిస్తూ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డా. చీమ శ్రీనివాస్ నియామక పత్రాన్ని జారీ చేశారు. తెలంగాణ ఉద్యమంలో అర్. కె.భూపాల్ అందించిన సేవలను గుర్తించి, ఉద్యమ కారుల సంక్షేమం, సంస్థ బలోపేతం, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కారుల సమస్యల పరిష్కారానికి మరింత సమర్థవంతంగా సేవలందించాలనే ఉద్దేశంతో ఈ నియామకం చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డా. చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యమంలో నిస్వార్థంగా పనిచేసిన నాయకులకు సంస్థలో తగిన గుర్తింపు ఇవ్వడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. అర్ కె భూపాల్ తన అనుభవంతో ఉద్యమ కారుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. నియామకం పై స్పందించిన ఆర్.కె. భూపాల్ , తన పై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ తెలంగాణ ఉద్యమ కారుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సంస్థ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.

## బిసి కమీషన్ మాజీ సభ్యుడు అచారికి జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు



నాగారం, జూన్ 6:-(వాయిస్ టుడే)బీ విశ్వబ్రాహ్మణ జాతిరత్నం, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు కల్వకుర్తి నియోజకవర్గంకు చెందిన బ్రహ్మశ్రీ తల్లోజు ఆచారికి పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శనివారం నాగారం కు చెందిన బీసీ సమాజం తరపున రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘాల తరపున బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, అనంతోజు బ్రహ్మచారి, బీసీ కుల సంఘాల జేసి రాష్ట్ర కన్వీనర్, రాష్ట్ర నాయకులు ముత్తోజు ఆమని, ముత్తోజు అభిషేక్, చెన్నోజు సంతోష్ చారి, ఉమ్మడి సురేంద్ర తదితరులు కలిసి అయమ జన్మదిన సందర్భంగా సన్మానించి అభినందనలు తెలిపారు.



## వర్షాకాలం ముందు వాటర్ లాగింగ్ పాయింట్స్ పరిశీలించిన బొంతు శ్రీదేవి యాదవ్

నాగారం, జూన్ 6:-(వాయిస్ టుడే): కుషాయిగూడ డివిజన్‌లో రానున్న వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలనే ఉద్దేశంతో చర్లపల్లి మాజీ కార్పోరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ శనివారం క్షేత్ర పర్యటన చేశారు. హైడ్రా అడిషనల్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మోహన్ రావుతో కలిసి సాయి నగర్ కాలనీ, టాటా మోటార్స్ మెయిన్ రోడ్, డీ మార్ట్ వద్ద ఉన్న వాటర్ లాగింగ్ పాయింట్స్‌ను బొంతు శ్రీదేవి యాదవ్ అధికారులకు చూపించారు. ప్రతి వర్షానికి నీరు నిలిచే ఈ ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి, డ్రైనేజీలను క్లియర్ చేయాలని హైడ్రా అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూడాలని కోరారు. వర్షాకాలం ముందే అధికారులు అప్రమత్తంగా ఉండి సమస్యలను పరిష్కరించాలని బొంతు శ్రీదేవి అన్నారు. ఈ పర్యటనలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యపై రౌండ్ టేబుల్ సమావేశం

నాగారం, జూన్ 6:-(వాయిస్ టుడే)బీ దమ్మాయిగూడ బాలాజీ నగర్ దళిత సంక్షేమ భవనంలో డంపింగ్ యార్డ్పై రౌండ్ టేబుల్ సమావేశం వివిధ రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలతో శనివారం జరిగింది. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ 10 లక్షల మంది ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. 15 కిలోమీటర్ల మేర భూగర్భ జలాలు, 20 కిలోమీటర్ల మేర గాలి కాలుష్యం అయి ప్రజల ప్రాణాలకు హానికర డంపిక యార్డ్ తొలగించాలన్నారు. విష వలయంలో 10 లక్షల మంది ప్రాణాలు ఉన్నాయని, ప్రజల ప్రాణాలు హరించకముందే దానిని తొలగించాలని డిమాండ్ చేశారు. పదివేల ఎకరాల భూమి, 14 చెరువులను కాలుష్యం మింగేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశం లో ఆయా పార్టీల, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## చెరువులను మింగేస్తున్న ఐకామ్ పరిశ్రమ



నాగారం, జూన్ 6: నాగారం మునిసిపాలిటీ పరిధిలోని ఐకామ్ ఇండస్ట్రీ (మేఘా గ్రూప్) జలబాయి కుంట చెరువును ఆక్రమించిన అంశాన్ని గతంలోనే తాను వెలికి తీసినట్లు శివసేన పార్టీ తెలంగాణ మెడ్చల్ ఇంచార్జ్ అక్కల సురేష్ కుమార్ శనివారం ఇక్కడ తెలిపారు. గతంలోనే ప్రజల దృష్టికి తీసుకువచ్చి, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశానని, అనంతరం ఇదే అంశాన్ని ప్రస్తావిస్తూ వెంటనే చర్యలు తీసుకోవాలని హైడ్రా కమిషనర్‌ను కోరిన టిఆర్ఎస్ అధినేత కె కవిత చొరవను అభినందిస్తున్నామన్నారు. ప్రజా ఆస్తులు, చెరువులు మరియు జల వనరుల పరిరక్షణ కోసం అన్ని వర్గాలు ముందుకు రావడం స్వాగతించదగ్గ విషయం అన్నారు. జలబాయి కుంట చెరువు ఆక్రమణపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి, తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి కార్యక్రమానికి ఆల్ కాలనీ అసోసియేషన్స్ పాల్గొన్నాలి

నాగారం, జూన్ 6:-(వాయిస్ టుడే): మేడ్చల్--మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాగారం డివిజన్, నాగారం--రాంపల్లి ప్రాంతాల అన్ని కాలనీల అధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు, కాలనీ వాసులందరు నేడు అనగా 7వ తేదీ ఆదివారం సాయంత్రం 5 గంటలకు మేడ్చల్--మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ నూతన కార్యాలయ భవనం భూమిపూజ మరియు శంకుస్థాపన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వస్తున్న నేపథ్యంలో ఆల్ కాలనీ అసోసియేషన్ కార్యవర్గాలు మొత్తం పాల్గొన్నాలని ఆల్ కాలనీస్ అసోసియేషన్ అధ్యక్షుడు మాజేటి వేణుగోపాల్ రావు శనివారం కోరారు. ఒక ముఖ్యమైన అధికారిక కార్యక్రమం కావున నాగారం--రాంపల్లి ప్రాంతాల అన్ని కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. అందరూ రేపు మధ్యాహ్నం 3 గంటలకు రాఘవేంద్ర సమీపంలోని సెరెనిటీ స్కూల్ గ్రౌండ్ వద్ద సమావేశమై, అక్కడి నుండి శంకుస్థాపన కార్యక్రమానికి కలిసి వెళ్ళాలని ఆయన కోరారు. మీ అందరి సహకారం మరియు పాల్గొనడం కార్యక్రమ విజయానికి ఎంతో అవసరం అన్నారు.

# కీసర మండలం చీర్యాలలో దారుణం

## అర్ధరాత్రి 50 మంది గుండాలతో భార్య భర్తపై దాడి, భూమి కబ్జా చేసేందుకు కుట్ర



నాగారం, జూన్ 6:-(వాయిస్ టుడే): మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కీసర మండలం చీర్యాల గ్రామంలో సర్వే నంబర్ 156లో ఉన్న కోళ్ల రమేష్ కు చెందిన ఎకరా ముప్పై ఏడు గుంటల భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నించి అర్ధరాత్రి 50 మంది గుండాలతో తమపై దాడి చేసిన పల్లె భద్రారెడ్డి అనే వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని భాదితులు కీసర పోలీసులకు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నాగారంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు రమేష్, పారిజాతలు మాట్లాడుతూ మా తాతలనాటి భూమిని చదును చేస్తూ ప్రహరీ గోడ పెట్టని ఉండగా పల్లె భద్రారెడ్డి అనే వ్యక్తి మా పక్కనే కొంత భూమి కొనుక్కుని ఈ భూమి కూడా మాదేనని గతంలో అనేకసార్లు మాపై దాడి చేశారని తెలిపారు. కీసర పోలీసులకు ఎన్నిసార్లు పిర్యాదు చేసినా పట్టించుకోలేదని గతరాత్రి కూడా తమపై దాడి చేశారని పిర్యాదు చేసినా కూడా పోలీసులు మాకు చెప్పకుండా ఎందుకు వెళ్లారని మమ్మల్నే బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు కబ్జాకోరులకు వత్తాసు పలుకుతున్నారని, మాకు చెందిన వ్యక్తి కంటైనర్ లో పడుకుంటే గోడ దూకి వచ్చి పెట్రోల్ పోయడంతో భయపడి బయటికి రావడంతో అతడిని కూడా చితక బాధారని తెలిపారు. ఇప్పటికైనా పోలీసులు, రెవెన్యూ అధికారులు పట్టించుకుని మా భూమి మాకు ఇప్పించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భాదితులు వేడుకున్నారు. గతంలో కూడా 2020 సంవత్సరములో ఈ భూమి మాదంటూ మా భూమి మీదికి రావడంతో కోర్టును ఆశ్రయించామని, 2025 లో కూడా ఇలాగే భూమి పైకి రావడంతో పోలీసులకు పిర్యాదు చేశామని, పోలీసులు పూర్తి స్థాయిలో రిపోర్టు ఇవ్వమని ఎమ్మార్వో, ఆర్డీవో ను కోరారు. భూమికి సంబంధించిన పూర్తి స్థాయి రిపోర్టును పోలీసులకు అందజేశారు. ఆ రిపోర్టు ప్రకారం సీపీ ఎవరి భూమిలో వారు ఉండాలని ఇరు వర్గాలకు సూచించారని, అయినా కూడా మా భూమి పైకి వచ్చి కబ్జా చేసేందుకు వచ్చి మాపై దాడి చేశారని భాదితులు వాపోతున్నారు. భద్రారెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

RNI No: TGTEL/25/A2649 VOICE OF PRAJALU వాయిస్ ఆఫ్ ప్రజలు ప్రజల గొంతుక - నిజం కోసం.. తెలుగు దినపత్రిక
హైదరాబాద్
ఆదివారం 7 జూన్ 2026

## గాంధీ ఆస్పత్రి గేటు వద్ద కత్తి దాడి.. వ్యక్తికి తీవ్ర గాయాలు

సికింద్రాబాద్, జూన్ 06 (వాయిస్ టుడే ప్రతినిధి): గాంధీ ఆస్పత్రి ఆవరణలో శనివారం కుటుంబ కక్షల నేపథ్యంలో ఆస్పత్రి ప్రధాన గేటు వద్ద గుంటూరుకు చెందిన సుమారు 45 ఏళ్ల వ్యక్తిపై మరో వ్యక్తి కత్తితో దాడి చేసిన ఘటన చోటుచేసుకుంది. ఈ దాడిలో బాధితుడి చేతులకు తీవ్ర గాయాలై అధిక రక్తస్రావం జరిగింది. ఘటనను గమనించిన గాంధీ ఆస్పత్రి భద్రతా సిబ్బంది వెంటనే స్పందించి బాధితుడిని ఎమర్జెన్సీ వార్డుకు తరలించారు. ప్రస్తుతం అతనికి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం కుటుంబ విభేదాలే ఈ దాడికి కారణమైనట్లు తెలుస్తోంది. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఆస్పత్రికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.

## తెలంగాణ భవన్‌లో 7న బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం

### ఎస్ఐఆర్ సమావేశం




హైదరాబాద్ : జూన్ 6(వాయిస్ టుడే) హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 2026 జూన్ 7 ఆదివారం ఉదయం 10:00 గంటలకు తెలంగాణ భవన్‌లో ముఖ్యమైన సభ్యత్వ నమోదు కార్యక్రమం మరియు ఎస్ఐఆర్ సమావేశం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి జి. నాగేందర్ గౌడ్, ఆర్.వి. మహేందర్ కుమార్ మరియు గడ్డం శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షత వహించనున్నారు. ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరుకానున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ముఖ్యంగా బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు తమ సోదరులు, సోదరీమణులు, బంధుమిత్రులతో కలిసి సమయానికి హాజరుకావాలని కోరారు. సమావేశం అనంతరం పాల్గొనేవారికి భోజన ఏర్పాట్లు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పార్టీ సభ్యత్వాన్ని మరింత విస్తరించడంతో పాటు భవిష్యత్ కార్యాచరణపై కీలక చర్చలు జరగనున్నాయని నిర్వాహక వర్గం తెలిపింది.



## బాలాజీ నగర్‌లో ప్రజా సమస్యల పరిష్కారంపై బండి రమేష్ విస్తృత పాదయాత్ర

కూకట్పల్లి: జూన్ 6(వాయిస్ టుడే) : కూకట్పల్లి నియోజకవర్గంలోని బాలాజీ నగర్ డివిజన్‌లో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ విస్తృత పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్ర సందర్భంగా ఆయన ప్రతి గల్లీ, ప్రతి వీధిని సందర్శించి స్థానిక ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. కాలనీవాసులు బండి రమేష్‌ను శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలతో ఘన స్వాగతం పలికారు. మహిళలు, పెద్దలు, అసోసియేషన్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను వినిపించారు.

డ్రైనేజ్ సమస్యలు, రోడ్ల దుస్థితి, మౌలిక వసతుల లోపం వంటి అంశాలపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేయగా, ఆయన సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అపోలో ఫార్మసీ ఎదురుగా ఉన్న రహదారి విస్తరణ అంశంపై ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని అందరికీ అనుకూలంగా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అలాగే డ్రైనేజ్ వ్యవస్థ పునరుద్ధరణ, రోడ్ల అభివృద్ధికి త్వరలోనే చర్యలు ప్రారంభిస్తామని చెప్పారు. తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని, అవసరమైతే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. "మళ్లీ పాదయాత్రకు వచ్చే సమయానికి బాలాజీ నగర్‌లో ఒక్క సమస్య కూడా మిగలకుండా చూడాలి" అని అధికారులకు, ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## పని మనుషులుగా చేరి, మత్తుమందు ఇచ్చి భారీ దోపిడీ

### నేపాలీ అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్

### తొమ్మిది మంది నిందితుల అదుపులోకి

సికింద్రాబాద్, జూన్ 6 (వాయిస్ టుడే ప్రతినిధి): వృద్ధ దంపతులను లక్ష్యంగా చేసుకుని ఇంట్లో పనిమనిషిగా చేరి, కొన్ని రోజులు నమ్మకంగా పనిచేసి, అనంతరం ఆ దంపతులకు మత్తుమందు ఇచ్చి చేతులు, కాళ్లు కట్టేసి భారీ దోపిడీకి పాల్పడిన అంతర్రాష్ట్ర నేపాలీ ముఠాను మల్కాజిగిరి కమిషనరేట్ పోలీసులు అరెస్ట్ చేశారు. దేశంలోని పలు నగరాల్లో గాలింపు చేపట్టి పరారీలో ఉన్న ప్రధాన నిందితులను పట్టుకున్నట్లు మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి వెల్లడించారు. జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కౌకూర్‌లో ఉన్న మోహన్స్ గోల్ఫ్ ఎన్‌క్లేవ్‌లో నివసించే అంతర్జాతీయ ఆర్బిట్రేటర్ మురళీ మోహన్ నర్సిపురం (68) దంపతులు ఇంట్లో ఒంటరిగా ఉంటున్న విషయాన్ని గమనించిన మీనా, రాజేష్ అనే నేపాలీ కార్మికులు దోపిడీకి పథకం రచించారు. మరో ఏడుగురు సహచరులతో కలిసి ముఠాగా ఏర్పడి, ఏప్రిల్ 25న సబీనా అనే మహిళను పనిమనిషిగా ఆ ఇంట్లో చేర్పించారు. మే 11న మీనా పుట్టినరోజు వేడుకల పేరిట నిందితులు సర్వెంట్ క్వార్టర్స్‌లో సమావేశమయ్యారు. రాత్రి సమయంలో ఐదుగురు నిందితులు ఇంట్లోకి ప్రవేశించి వృద్ధ దంపతులను బంధించారు. అనంతరం వారికి మత్తు పదార్థం ఇచ్చి స్పృహ కోల్పోయేలా చేసి, ప్లాస్టిక్ టేపులు, బట్టలతో కట్టేసి బెదిరింపులకు పాల్పడ్డారు. ఇంట్లోని అల్మారాలు పగులగొట్టి 60 తులాల బంగారు ఆభరణాలు, 15 కిలోల వెండి వస్తువులు, రెండు మొబైల్ ఫోన్లు, 3,000 అమెరికన్ డాలర్ల నగదును దోచుకెళ్లారు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు ఎల్అండ్‌వో, ఎస్‌వోటీ, సీసీఎస్ విభాగాల సహకారంతో ఆరు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. దర్యాప్తులో భాగంగా 255 సీసీటీవీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించి, వేలిముద్రలు సహా శాస్త్రీయ ఆధారాల ద్వారా నిందితులను గుర్తించారు. నిందితులు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ద్వారా దేశం విడిచి వెళ్లేందుకు ప్రయత్నించగా, బెంగళూరు, ఢిల్లీ, ముంబై, లక్నో, పూణేతో పాటు నేపాల్ సరిహద్దు ప్రాంతాల్లో గాలింపు చేపట్టిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. నేరం జరిగిన ఐదు రోజుల్లో నలుగురిని అరెస్ట్ చేయగా, గత 20 రోజులుగా కొనసాగిన నిఘా అనంతరం ప్రధాన నిందితులు మీనా, రాజేష్, డేనియల్ చారో, కిరణ్‌లను శనివారం అరెస్ట్ చేశారు.





# ఆత్మగౌరవ భవనాన్ని కట్టుకుందాం.. మున్నూరు కాపుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకుందాం!

### కోకాపేటలో ఘనంగా మున్నూరు కాపు ఫౌండేషన్ ట్రస్ట్ వార్షికోత్సవ వేడుకలు



హైదరాబాద్, కోకాపేట, జూన్ 6 (వాయిస్ టుడే): మున్నూరు కాపుల ఆత్మగౌరవానికి ప్రతీకగా కోకాపేటలో నిర్మాణంలో ఉన్న ఆత్మగౌరవ భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని, ఇందుకోసం రాష్ట్రంలోని ప్రతి మున్నూరు కాపు కుటుంబం తమవంతు సహకారం అందించాలని మున్నూరు కాపు ప్రముఖులు పిలుపునిచ్చారు. తెలంగాణ మున్నూరు కాపు ఫౌండేషన్ ట్రస్ట్ బోర్డు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కోకాపేటలో గత ప్రభుత్వం కేటాయించిన ఐదు ఎకరాల స్థలంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ట్రస్ట్ బోర్డు చైర్మన్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, అపెక్స్ కౌన్సిల్ చైర్మన్ ఆది శ్రీనివాస్, మాజీ మంత్రి గంగుల కమలాకర్, మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మా శ్రీరామ్ చక్రవర్తి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మున్నూరు కాపుల ఆత్మగౌరవం ఆకాశాన్ని తాకేలా ఆత్మగౌరవ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని, ప్రభుత్వం తరఫున మరిన్ని నిధులు సమకూర్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌లతో మాట్లాడి నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సహాయం అందేలా ప్రయత్నిస్తానన్నారు. ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా మున్నూరు కాపులందరూ సంఘటితమై భవన నిర్మాణాన్ని విజయవంతం చేయాలని కోరారు. కోకాపేటలో నిర్మాణమవుతున్న ఆత్మగౌరవ భవనం మున్నూరు కాపులందరి ఆస్తి అని పేర్కొన్నారు. భవన నిర్మాణానికి ఆటంకాలు కల్పించే ప్రయత్నాలు చేయకుండా ఐక్యతతో ముందుకు రావాలని సూచించారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ "ఒకే కులం -- ఒకే సంఘం" నినాదంతో ఐకమత్యాన్ని చాటుదామని, నలభై లక్షల మున్నూరు కాపు బిడ్డలందరూ భవన నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పేద, ధనిక తేడాలు లేకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మా శ్రీరామ్ చక్రవర్తి మాట్లాడుతూ తన తండ్రి బొమ్మా వెంకన్న ఆశయాలను కొనసాగిస్తూ మున్నూరు కాపుల సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు. కుటుంబ సభ్యులతో చర్చించి భవన నిర్మాణానికి గణనీయమైన విరాళం అందజేస్తానని ప్రకటించారు.

మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తం పటేల్ మాట్లాడుతూ ప్రతి మున్నూరు కాపు కుటుంబం నిర్మాణంలో భాగస్వాములు కావాలని, "ఇంటికి ఒక కర్ర" అందించే స్థాయిలో సహకారం అందించాలని కోరారు. ట్రస్ట్ కార్యదర్శి రౌతు కనకయ్య మాట్లాడుతూ భావితరాలకు ఉపయోగపడేలా ఆధునిక సౌకర్యాలతో భవన నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ట్రస్ట్ సభ్యుడు గాలి అనిల్ కుమార్ మాట్లాడుతూ నిర్మాణానికి గతంలో ప్రకటించిన కోటి రూపాయలకు అదనంగా మరో కోటి రూపాయల విలువైన నిర్మాణ సామగ్రి అందజేస్తానని ప్రకటించారు. ట్రస్ట్ కోశాధికారి తూడి ప్రవీణ్ కుమార్ వార్షిక నివేదికను సమర్పించారు. ట్రస్ట్ సభ్యులు మంగళారపు లక్ష్మణ్, రమేశ్ హజారి, పన్నాల విష్ణువర్ధన్ తదితరులు నిర్మాణానికి అవసరమైన ఆర్థిక వనరుల సమీకరణపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ దాతలు పుట్టా వేణుగోపాల్ రూ.1 కోటి, కల్లూరి హనుమంతరావు రూ.50 లక్షలు, గోపాల గణేష్ రూ.11 లక్షలు విరాళంగా ప్రకటించగా, శంషాబాద్ మాజీ జెడ్పీటీసీ బోరుకుంట సతీష్ రూ.1,07,771 చెక్కును అందజేశారు. కార్యక్రమంలో అల్లం భాస్కర్, సత్తు మల్లేష్, పెద్ది పెంటయ్య, కంచె సత్యనారాయణ, బండి పద్మక్క, గాదె రాజశేఖర్, తుల అరుణ్ కుమార్, కె.ఎస్. ఆనంద్, వాసుదేవుల వెంకటనర్సయ్య, ఆదం విజయ్ కుమార్, లవంగాల అనిల్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో "జై మున్నూరుకాపు -- జై జై మున్నూరుకాపు", "వర్ధిల్లాలి వర్ధిల్లాలి మున్నూరుకాపు ఐక్యత వర్ధిల్లాలి" అనే నినాదాలతో కోకాపేట పరిసరాలు మార్మోగాయి.





# శివాజీ మహారాజ్, సర్దార్ పటేల్ ఆశయాలతో కాపు సమాజ ఐక్యతకు కృషి చేయాలి

### "కుర్మీ జోడో" ఉద్యమ ప్రారంభ సభలో వక్తల పిలుపు

కర్జత్ (మహారాష్ట్ర), జూన్ 6 (వాయిస్ టుడే): అఖిల భారతీయ కుర్మీ క్షత్రియ మహాసభ మహారాష్ట్ర రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "కుర్మీ జోడో" ఐక్యతా ఉద్యమ ప్రారంభ కార్యక్రమం కర్జత్ సమీపంలోని కిరవలిలో ఘనంగా జరిగింది. ఛత్రపతి శివాజీ మహారాజ్ రాష్ట్రాభిషేక దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుంచి కాపు, కుర్మీ, కుంభీ, నాయకర్,దాదాపు 18 రాష్ట్రాల సమాజ నాయకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో పలువురు ప్రముఖులు ప్రసంగించారు.

వక్తలు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ స్వరాజ్య స్థాపన కోసం చేసిన త్యాగాలు, ఆయన పరిపాలనా దక్షత దేశానికి ఆదర్శమని పేర్కొన్నారు. అలాగే భారత ఐక్యత శిల్పి సర్దార్ వల్లభభాయ్ పటేల్ దేశంలోని సంస్థానాలను ఏకం చేసి జాతీయ సమైక్యతకు పునాది వేశారని గుర్తు చేశారు. వారి ఆశయాలను కొనసాగిస్తూ సమాజ అభ్యున్నతి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ నిజాం పాలన కాలంలో హైదరాబాద్ రాష్ట్రం ఔరంగాబాద్ వరకు విస్తరించి ఉండేదని గుర్తు చేశారు. ఆ సమయంలో మున్నూరు కాపు, కుంభీ, కుర్మీ, కాపు సమాజాలు ఒకే జాతి మూలాలతో కలిసి జీవించాయని తెలిపారు. ప్రాంతాల విభజనతో పరస్పర సంబంధాలు తగ్గిపోయాయని, ఇప్పుడు దేశవ్యాప్తంగా ఉన్న కాపు సోదరులు ఒక్క వేదికపైకి రావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.





సర్దార్ వల్లభభాయ్ పటేల్, ఛత్రపతి శివాజీ మహారాజ్ చూపిన ఐక్యతా మార్గంలో నడుస్తూ సమాజానికి పూర్వ వైభవం తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. త్వరలో "అఖిల భారతీయ కాపు ఐక్య వేదిక" పేరుతో జాతీయ స్థాయి సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ప్రకటించారు. అన్ని రాష్ట్రాల నుంచి సమాజ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై ఐక్యతను చాటాలని కోరారు.

వాయిస్ టుడే న్యూస్ మేనేజింగ్ డైరెక్టర్, మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ పటేల్ మాట్లాడుతూ ముంబయి నిర్మాణం, అభివృద్ధిలో మున్నూరు కాపు సమాజానికి విశిష్ట పాత్ర ఉందని గుర్తు చేశారు. మహారాష్ట్ర రాజకీయ చరిత్రలో మున్నూరు కాపు వర్గానికి చెందిన మారోత్రావ్ కన్నంవర్ ముఖ్యమంత్రిగా సేవలందించారని తెలిపారు. తెలంగాణ, మహారాష్ట్ర ప్రాంతాల మధ్య సామాజిక, సాంస్కృతిక బంధాలు ఎన్నో దశాబ్దాలుగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

కాపు, కుర్మీ, కుంభీ సమాజాలు పరస్పర సహకారంతో ముందుకు సాగి ఐక్యతను బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమాజ యువత విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం, ఆర్థికాభివృద్ధి రంగాల్లో ముందుకు రావడానికి సంఘటిత శక్తిగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జగన్నాథ్ అప్పా షిండే, పాండురంగ్ పటేల్, సదానంద్ సురోషే, గణపత్ తాత్యా విశే, కిశోర్ కుద్వే, హరిభావు పటేల్, గజానన్ జాధవ్, తుకారాం పష్టే, సంజయ్ భోరే, జితేంద్ర పటేల్, అరుణ్ మోరే తదితరులు పాల్గొన్నారు. చివరగా "ఐక్యతే మా బలం -- అభివృద్ధే మా లక్ష్యం" అనే నినాదంతో సమాజ ఐక్యతకు కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య జన్మదిన వేడుకలు





యాదగిరిగుట్ట (వాయిస్ టుడే) : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని బీర్ల నిలయం వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఉదయం నుంచే అభిమానులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో హాజరై జన్మదిన వేడుకలను ఉత్సాహభరితంగా జరిపారు. జన్మదిన సందర్భంగా బీర్ల అయిలయ్య ఉదయం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు అందుకున్నారు. తర్వాత యాదగిరిగుట్ట పట్టణంలోని బీర్ల నిలయం వద్ద నిర్వహించిన వేడుకల్లో భాగంగా, శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అర్చకులు బీర్ల అయిలయ్య ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులకు నిత్యావసర ఆహార సరుకులను పంపిణీ చేశారు.

అనంతరం రాష్ట్ర, ఆలేరు నియోజకవర్గం, నలుమూలల నుండి భారీ సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులు, నాయకుల సమక్షంలో జన్మదిన వేడుకలు అట్టహాసంగా కొనసాగాయి. అభిమానులు ఏర్పాటు చేసిన భారీ క్రేన్ గజమాలతో బీర్ల అయిలయ్య ఘనంగఘనంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య జన్మదిన వేడుకలు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని బీర్ల నిలయం వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఉదయం నుంచే అభిమానులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో హాజరై జన్మదిన వేడుకలను ఉత్సాహభరితంగా జరిపారు. జన్మదిన సందర్భంగా బీర్ల అయిలయ్య ఉదయం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు అందుకున్నారు.

తర్వాత యాదగిరిగుట్ట పట్టణంలోని బీర్ల నిలయం వద్ద నిర్వహించిన వేడుకల్లో భాగంగా, శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అర్చకులు బీర్ల అయిలయ్య ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులకు నిత్యావసర ఆహార సరుకులను పంపిణీ చేశారు. అనంతరం రాష్ట్ర, ఆలేరు నియోజకవర్గం, నలుమూలల నుండి భారీ సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులు, నాయకుల సమక్షంలో జన్మదిన వేడుకలు అట్టహాసంగా కొనసాగాయి. అభిమానులు ఏర్పాటు చేసిన భారీ క్రేన్ గజమాలతో బీర్ల అయిలయ్య ఘనంగా సత్కరించారు. సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించగా, పలువురు యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అదేవిధంగా విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ చేసి వారి విద్యాభివృద్ధికి తన సహకారాన్ని తెలియజేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు బీర్ల నిలయం వద్ద అభిమానులు, ప్రజలు, కార్యకర్తల రాకపోకలతో ప్రాంతం జనసంద్రంగా మారింది.

జన్మదిన వేడుకలు ఆనందోత్సాహాల మధ్య వైభవంగా సాగాయి. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు , జాయింట్ కలెక్టర్ వెంకారెడ్డి , ఆర్డీవో కృష్ణారెడ్డి వివిధ మండలాల సర్పంచులు, మున్సిపల్ చైర్‌పర్సన్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సత్కరించారు. సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించగా, పలువురు యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అదేవిధంగా విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ చేసి వారి విద్యాభివృద్ధికి తన సహకారాన్ని తెలియజేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు బీర్ల నిలయం వద్ద అభిమానులు, ప్రజలు, కార్యకర్తల రాకపోకలతో ప్రాంతం జనసంద్రంగా మారింది. జన్మదిన వేడుకలు ఆనందోత్సాహాల మధ్య వైభవంగా సాగాయి. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ గారు, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు జాయింట్ కలెక్టర్ వెంకారెడ్డి , ఆర్డీవో కృష్ణారెడ్డి గారు, వివిధ మండలాల సర్పంచులు, మున్సిపల్ చైర్‌పర్సన్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కొత్తగూడెం క్లబ్‌లో ఈ నెల 8న జరగనున్న "రాకేష్ రెడ్డి ఈ-క్లాసెస్ యాప్" లాంచ్

### కార్యక్రమాన్ని విజయవంతం చేయండి
### బిఆర్ఎస్వి జూపెల్లి దుర్గాప్రసాద్



పాల్వంచ జూన్ 6 (వాయిస్ టుడే) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణం లోని లైబ్రరీ కి వెళ్లిన టిఆర్ఎస్వి పాల్వంచ పట్టణ అధ్యక్షులు జూపెల్లి దుర్గాప్రసాద్ అక్కడ ఉన్నటువంటి ప్రభుత్వ ఉద్యోగ అవకాశాల కోసం ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగ యువతతో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఈ యాప్ ఒక గొప్ప అవకాశమని అన్నారు. పోటీ పరీక్షలకు సంబంధించిన నాణ్యమైన కోర్సులు, స్టడీ మెటీరియల్, అనుభవజ్ఞులైన అధ్యాపకుల మార్గదర్శకత్వం పూర్తిగా ఉచితంగా అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. ఈ నెల 8వ తేదీ (సోమవారం) ఉదయం 10 గంటలకు కొత్తగూడెం క్లబ్, రైటర్ బస్తీలో నిర్వహించనున్న రాకేష్ రెడ్డి ఈ-క్లాసెస్ యాప్ లాంచ్ ఎవర్నెస్ ప్రోగ్రాం కు జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగ సాధన దిశగా ముందుకు సాగాలనుకునే ప్రతి యువకుడు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, యాప్ ద్వారా అందించే ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు,

# 50 వేల ఓట్లతో ప్రజలు తిరస్కరించిన యార్లగడ్డను విమర్శించే స్థాయి పేర్ని నానికి లేదు

### గన్నవరం టీడీపీ నాయకులు



కృష్ణా జిల్లా-గన్నవరం(వాయిస్ టుడే): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పోలవరం, అమరావతి, పరిశ్రమలు, ఉద్యోగాల కల్పనపై దృష్టి సారిస్తుంటే వైఎస్సార్‌సీపీ నాయకులు మాత్రం అసత్య ప్రచారాలు, వ్యక్తిగత విమర్శలతో కాలక్షేపం చేస్తున్నారని గన్నవరం టీడీపీ నాయకులు మండిపడ్డారు. ప్రజా తీర్పును అవమానించే వ్యాఖ్యలు కొనసాగిస్తే ప్రజల మధ్యే గట్టి సమాధానం చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. గన్నవరం టీడీపీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర టీడీపీ మాజీ కార్యదర్శి దొంతు చిన్నా, గన్నవరం మండల టీడీపీ అధ్యక్షుడు గుడపాటి తులసి మోహన్, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కోసరాజు సాయిరాం, తెలుగు మహిళ నియోజకవర్గ అధ్యక్షురాలు మేడేపల్లి రమ, బీసీ సెల్ అధ్యక్షుడు మోదుగుమూడి సత్యనారాయణ వైఎస్సార్‌సీపీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు పేర్ని నానిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర టీడీపీ మాజీ కార్యదర్శి దొంతు చిన్నా మాట్లాడుతూ.. 50 వేల ఓట్ల భారీ తేడాతో ప్రజలు తిరస్కరించిన నాయకుడికి వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వడం ఆ పార్టీ దివాళాకోరు రాజకీయాలకు నిదర్శనమన్నారు. ప్రజలు చిత్తుగా ఓడించిన వ్యక్తి ఇప్పుడు గన్నవరం అభివృద్ధిపై మాట్లాడటం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు టికెట్ వస్తుందా రాదా అని మాట్లాడే స్థాయి పేర్ని నానికి లేదన్నారు. దమ్ముంటే గన్నవరంలో యార్లగడ్డ వెంకట్రావుపై పోటీ చేసి ప్రజా తీర్పు తీసుకోవాలని సవాల్ విసిరారు. గన్నవరం మండల టీడీపీ అధ్యక్షుడు గుడపాటి తులసి మోహన్ మాట్లాడుతూ.. గన్నవరం నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం, ఉద్యోగ కల్పన అనే మూడు అజెండాలతో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ముందుకు వెళ్తుంటే దానిని చూసి వైఎస్సార్‌సీపీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. 20 వేల ఉద్యోగాల లక్ష్యంతో పరిశ్రమలను తీసుకొస్తున్న నాయకుడిపై నిరాధార విమర్శలు చేయడం దివాళాకోరు రాజకీయమని మండిపడ్డారు. రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కోసరాజు సాయిరాం మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ హయాంలో మూతపడిన అశోక్ లేలాండ్ పరిశ్రమను తిరిగి ప్రారంభించి యువతకు ఉపాధి కల్పించిన ఘనత ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుదేనని చెప్పారు. ఇంటింటికీ వైద్య సేవలు, పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం, గ్రామాల అభివృద్ధి, రోడ్ల నిర్మాణం వంటి కార్యక్రమాలు ప్రజలకు కనిపిస్తుంటే పేర్ని నాని మాత్రం అసత్య ప్రచారాలతో రాజకీయ ఉనికి కోసం ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. అభివృద్ధిపై చర్చకు ఎక్కడికైనా రావాలని బహిరంగ సవాల్ విసిరారు. తెలుగు మహిళ అధ్యక్షురాలు మేడేపల్లి రమ మాట్లాడుతూ.. ప్రజా తీర్పుతో ఘోరంగా ఓడిపోయిన నాయకులు అద్దంలో తమ ముఖం చూసుకుని మాట్లాడాలని అన్నారు. గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్ సుందరీకరణ నుంచి గ్రామాల్లో మౌలిక వసతుల వరకు జరిగిన అభివృద్ధి ప్రజలకు స్పష్టంగా కనిపిస్తోందని చెప్పారు. అభివృద్ధిని చూడలేక అసత్యాలు ప్రచారం చేయడం వైఎస్సార్‌సీపీ నాయకులకు అలవాటుగా మారిందని విమర్శించారు. బీసీ సెల్ అధ్యక్షుడు మోదుగుమూడి సత్యనారాయణ మాట్లాడుతూ.. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఒక్క రూపాయి అవినీతి మచ్చ లేకుండా ప్రజల కోసం పనిచేస్తున్న నాయకుడని అన్నారు. గన్నవరం ప్రశాంతతను, అభివృద్ధిని చూసి ఓర్వలేక వ్యక్తిగత విమర్శలకు దిగుతున్న పేర్ని నాని ప్రజలకు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి బోడపాటి రవికుమార్, జిల్లా టీడీపీ కార్యదర్శి జొన్నలగడ్డ సుధాకర్, క్లస్టర్ ఇంచార్జి తంగిరాల శ్రీనివాసరావు, టిడిపి సీనియర్ నాయకులు జాస్తి తాతారావు, కొండపావులూరు పి.ఏ.సి.ఎస్ చైర్ పర్సన్ మల్లారెడ్డి కిషోర్, యూనిట్ ఇంచార్జి కంచర్ల సూర్య, తిరువీధి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో భక్తిరసమయ టీటీడీ నగర సంకీర్తన

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా జూన్-06 వాయిస్ టుడే : సుల్తానాబాద్ శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం వారు రెండు నుంచి ఆరు వరకు నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలలో భాగంగా శనివారం నగర సంగీత భక్తుల కోలాహలం తో నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ పెద్దపల్లి జిల్లా ధర్మాచార్యులు మెంగాని చంద్రశేఖర్ మాట్లాడుతూ పాల్గొని, ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ నెల రెండు మూడు నాలుగు తారీఖులలో అల్లంకి వైకుంఠం ప్రవచన కార్యక్రమం నిర్వహించారు భజన కార్యక్రమాలు స్థానిక భవిత బృందం చే నిర్వహించడం జరిగిందని శుక్రవారం లక్ష్మీ కుంకుమ పూజ కార్యక్రమం వల్ల కొండ మఠం మహేష్ పూజా కార్యక్రమం నిర్వహించారు. శనివారం ఆలయ చైర్మన్ మారుతి వైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు రామ్మూర్తి అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్ పవిత్ర బంధం స్థానిక మహిళలచే నగర సంకీర్తన భక్తుల కోలహాలంగా నిర్వహించడం జరిగింది. అనంతరం ఆలయ కమిటీ శాలువాలతో సత్కరించడం జరిగింది అనంతరం ఇట్టి కార్యక్రమాన్ని టిటిడి ద్వారా ఉమ్మడి కరీంనగర్ వరంగల్ జిల్లాల అధికారి రామిరెడ్డి కృష్ణమూర్తి కి ఈ గ్రామం ఈ దేవాలయ భక్త బృందం తరపున చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు మీరంతా ఉత్సాహంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటే పెద్దపల్లి జిల్లా ధర్మచార్యులుగా మీకు అనేక కార్యక్రమాలు అందిస్తామని చంద్రశేఖర్ తెలిపారు..



## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్

హుజుర్ నగర్ : జూన్, 06 (వాయిస్ టుడే ప్రతినిధి) ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం హుజూర్ నగర్ పట్టణంలోని గోవిందాపురంలో ప్రజా పాలన కార్యక్రమంలోముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర నిటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతోహుజూర్ నగర్ పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని వెల్లడించారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పేదల సంక్షేమానికి సన్న బియ్యం పథకమును ప్రవేశపెట్టారని తెలిపారు. పేదలకు గ్యాస్ సబ్సిడీ ఉచిత బస్సు రవాణా సౌకర్యం ఉచిత విద్యుత్తుఅందిస్తున్నామని తెలిపారు. స్మశాన వాటిక పనులు చేపడుతామని తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పునర్నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. గోవిందపురం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి వెంటనే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.

కమ్యూనిటీ హాల్లో ఫ్యాన్లను ఏర్పాటు చేసేందుకు వెంటనే నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారుకమ్యూనిటీ హాలుకు వెంటనే విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గోవిందపురంలోఅభివృద్ధిపనులకు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ ,మరియు వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున రావు , మున్సిపల్ కమిషనర్ కె సతీష్ , సహాయ సహకారాలు అందించాలని 8 వార్డు కౌన్సిలర్ కోలా ఉదయభాను కోరారు ఎస్సీ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి 30 లక్షలు, ప్రభుత్వ పాఠశాల పనులకు అదనంగా మరో 20 లక్షలు నిధులు మంజూరు చేయాలని కోరారు. స్మశాన వాటిక అభివృద్ధికి 40 లక్షల రూపాయలు నిధులుమంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున రావు, కమిషనర్ సతీష్ కుమార్, ఏఈ వినోదు, శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, విద్యుత్ ఖ.ఎ. రాంప్రసాద్, ఆయుష డాక్టర్ చందన్ కుమార్, ఇందిరాల రామకృష్ణ, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రాజశేఖర్, వివిధ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## ఖరీఫ్ సీజన్‌కు రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలి

### తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు దుగ్గి బ్రహ్మం

హుజూర్‌నగర్, జూన్ 6: (వాయిస్ టుడే ప్రతినిధి): ఖరీఫ్ వ్యవసాయ పనులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, జీలు, పెసలు,పురుగుమందులు మరియు ఇతర వ్యవసాయ ఇన్‌పుట్‌లను ప్రభుత్వం ద్వారా సకాలంలో అందించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు దుగ్గి బ్రహ్మం హుజూర్‌నగర్ మండల వ్యవసాయ అధికారి స్వర్ణ కుమారి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దుగ్గి బ్రహ్మం మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే రైతులకు అవసరమైన వ్యవసాయ సామగ్రి అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువులు, పురుగుమందుల విక్రయాలను అరికట్టేందుకు వ్యవసాయ శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా విత్తనాలు, జీలు, పెసలు,ఎరువులు, పురుగుమందులు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం హుజూర్‌నగర్ మండల అధ్యక్షులు పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, కార్యదర్శి మీగడ రాములు, ప్రజా సంఘాల నాయకులు చారి, వెంకటేశ్వర్లు, చందాల భిక్షం, వెలిశెట్టి వీరస్వామి, దేవాలయం రామిరెడ్డి, గుండా రామ్‌రెడ్డి, పురుషోత్తం రెడ్డి, లింగారెడ్డి, గుర్రం సత్యనారాయణ రెడ్డి తదితరులు మరియు రైతులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభ ఘనంగా నిర్వహణ

**ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం సిద్దాపూర్ సర్పంచ్ మొహమ్మద్ షరీఫ్**

ఝరాసంగం జూన్06 (వాయిస్ టుడే) : ఝరాసంగం మండలంలోని సిద్దాపూర్ గ్రామంలో శనివారం ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ గ్రామ సభ ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మొహమ్మద్ షరీఫ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎన్ఆర్ఈజీఎస్ మండల ఏపీఓ రాజ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మొహమ్మద్ షరీఫ్ మాట్లాడుతూ, అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. గ్రామ సభల ద్వారా ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యమన్నారు. విద్య, వైద్యం, పారిశుద్ధ్యం వంటి రంగాల్లో ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అంటువ్యాధుల నివారణ కోసం ప్రతి కుటుంబం తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని పిలుపునిచ్చారు.రైతులకు పంట మార్పిడి విధానాలు, వ్యవసాయ శాఖ సూచించే శాస్త్రీయ సాగు పద్ధతులపై అవగాహన కల్పించారు. అలాగే 'బడిబాట' కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న నాణ్యమైన విద్య, డిజిటల్ తరగతులు, మధ్యాహ్న భోజన పథకం వంటి సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు..ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లను నమోదు చేసుకోవాలని, మహిళల భద్రత కోసం ఏర్పాటు చేసిన షీ టీమ్స్ సేవలను అవసరమైన సమయంలో వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కంచన్న రాథోడ్, ఉపసర్పంచ్ ఇములమ్మ, మొయిజ్, మొహమ్మద్, రామ్‌రెడ్డి, నయీమ్, ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నూతన బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

శాయంపేట (వాయిస్ టుడే): పరకాల నుంచి శాయంపేట మీదుగా సాధనపల్లి వరకు నూతన బస్సు సేవ ప్రారంభమైంది. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రజా విజ్ఞప్తి మేరకు ఈ సేవను మంజూరు చేయించి శనివారం ఉదయం మండలకేంద్రంలో ఘనంగా జెండా ఊపి ప్రారంభించారు.ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితంగా ఉంటుందని ఈ సౌకర్యం విద్యార్థులకు, స్థానిక ప్రజలకు ప్రయాణాన్ని సులభతరం చేస్తుందని, చిరు వ్యాపారులకు, పట్టణాలకు అత్యవసర పరిస్థితుల్లో వెళ్ళే ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. మండలంలోని కొన్ని గ్రామాల మధ్య సరైన ప్రభుత్వ రవాణా లేకపోవడం వల్ల గతంలో ప్రజలు ఆటోలు, ఇతర ప్రైవేట్ వాహనాలపై ఆధారపడాల్సి వచ్చేదని దీని వలన ఖర్చు, సమయం అధికంగా ఉండేదని కావున సామాన్య ప్రజలకు మేలు చేసే విధంగా,ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే విధంగా ఈ బస్సు సర్వీసును ప్రారంభిస్తున్నట్టు,కావున ప్రజలు ఆర్టీసీ సేవలను వియోగించుకుని తద్వారా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను లాభాల్లోకి తీసుకెళ్లి తమ వంతు సహకారాన్ని కూడా అందించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్, ఎంపిడిఓ ఫణిచంద్ర, మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి చల్లా చక్రపాణి, మార్కెట్ వైస్ చైర్మన్ మారపెల్లి రవీందర్, మస్కే కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## కరాటే శిక్షణతో విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంపొందుతుంది

**మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**

**ఒకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఆధ్వ ర్యంలో నిర్వహించిన కరాటే బెల్ట్‌ల ప్రధానోత్సవ కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ చైర్మన్**

రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే ప్రతినిధి) : వేములవాడ పట్టణంలోని మహా లింగేశ్వర గార్డెన్ లో శనివారం ఒకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఆధ్వ ర్యంలో నిర్వహించిన కరాటే బెల్ట్ ప్రదానోత్సవ కార్యక్ర మంలో వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేసవి కాలంలో శిక్షణ పూర్తి చేసుకుని తదుపరి స్థాయికి అర్హత సాధించిన 80 మంది విద్యార్థులకు బెల్ట్స్ ప్రదానం చేసి అభినందనలు తెలిపారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ కరాటే వంటి మా ర్షల్ ఆర్ట్స్ విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ధైర్య సాహసాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషి స్తాయన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదు వుతో పాటు శారీరక దృఢత్వం, స్వీయ రక్షణ నైపుణ్యా లను కూడా అలవర్చుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అవధూత రజినీకాంత్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పీర్ మహమ్మద్, కరాటే శిక్షకులు లోలోపు రాజు, దండుగుల శంకర్, పి. భాస్కర్, బి.శ్యామ్ కుమార్ విద్యార్థులు, తల్లిదం డ్రులు పాల్గొన్నారు.

# చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయాలి

**పారిశుధ్య వాహనాలకు అప్పగించాలి**

**ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంచాలి**

**జల వనరులు సంరక్షించాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా తంగళ్లపల్లి మండలం రామన్నపల్లిలో ఐ ప్రత్యేక గ్రామ సభ నిర్వహణ**



వాయిస్ టుడే ప్రతినిధి,రాజన్న సిరిసిల్ల: ప్రతి ఇంటిలో చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయాలని, పారిశుధ్య వాహనాలకు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా తంగళ్లపల్లి మండలం రామన్నపల్లి గ్రామంలోని ప్రగతి ప్రాంగణంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక గ్రామసభకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వర్షాకాల సన్నద్ధత, పంటల మార్పిడి, వ్యవసాయ, బడి బాట, ఘన వ్యర్థాల నిర్వహణ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, పారిశుద్ధ్యం, వన మహోత్సవం, జల సంరక్షణ, మహిళల రక్షణ, షి టీమ్, భరోసా కేంద్రం తదితర అంశాలపై గ్రామ ప్రజలతో సుదీర్ఘంగా చర్చించి అవగాహన కల్పించారు.గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి నాలుగు చెత్త బుట్టలు పంపిణీ చేయాలని, బట్ట సంచులు ఇవ్వాలని, గ్రామంలో స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేసి..స్టీల్ ప్లేట్స్, గ్లాసులు, జగ్గులు ఇవ్వాలని ప్రతి వేడుకలకు ఇవ్వాలని ప్రతిపాదనలు చేశారు.

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ .. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కింద 10 థీమ్ లతో 10 శాఖల ఆద్వర్యంలో వివిధ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు.వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రభుత్వ పథకాలు, సంక్షేమ అభివృద్ధి పనులు ప్రజల్లోకి తీసుకువెళ్లడం, సంపూర్ణ అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు చేస్తున్నారని పేర్కొన్నారు.

వర్షాకాలానికి ముందే గ్రామాల్లోని డ్రైనేజీలు శుభ్రం చేయించాలని తెలిపారు.డ్రైనేజీల్లో ప్లాస్టిక్, బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయవద్దని కోరారు.ఘన వ్యర్థాల నిర్వహణ -2026 పై ప్రజలు కచ్చితంగా అవగాహన కలిగి ఉండాలని, చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయాలని సూచించారు. తడి, పొడి, సానిటరీ, ప్రత్యేక చెత్తగా వేరుచేసి గ్రామ పంచాయతీ వాహనానికి అందించాలని సూచించారు.సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్వహణపై అవగాహన పొందాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రతి గ్రామంలో గ్రామస్థులను సెగ్రిగేషన్ షెడ్లకు తీసుకు వెళ్లాలని సూచించారు.నీటి ట్యాంకులను నెలకు మూడు సార్లు బ్లీచింగ్ తో సిబ్బంది శుభ్రం చేయాలని ఆదేశించారు.

ఎల్ నినో ప్రభావం దృష్ట్యా పంటలు సాగు చేసేముందు వ్యవసాయ అధికారులను సంప్రదించి, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తే ఇబ్బందులు ఉండవని వివరించారు. ఆయిల్ పామ్, సన్న వడ్లు, కూరగాయలు, పప్పు ధాన్యాలు తదితర లాభదాయక పంటలను సాగు చేయడానికి రైతులు ముందుకు రావాలని సూచించారు. ఆయిల్ పామ్ కు సంబంధించి సిద్దిపేట జిల్లా నర్మేట లో పరిశ్రమ ఉందని, పండించిన దిగుబడిని పరిశ్రమకు తీసుకువెళ్ళడానికి దూర భారం కూడా లేదని గుర్తు చేశారు.పంట మార్పిడి చేయకపోతే నేల సారం తగ్గుతుందనే విషయాన్ని రైతులు గమనించాలని పేర్కొన్నారు.ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఇంటింటికీ వచ్చి వివరాలు సేకరించే బీఎల్ఓలకు ప్రజలు సహకరించాలని సూచించారు.కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఈ నెల 25 వ తేదీ నుంచి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యమన్నారు. గుర్తింపు కార్డులు చూపించి మ్యాపింగ్ ప్రక్రియకు సహకరించాలని కోరారు.

బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు పంపించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ప్రభుత్వం అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.జలవనరులు సంరక్షించాలని, ఇంకుడు గుంతలు శుభ్రం చేసి సిద్ధంగా ఉంచాలని, చెరువులు, గ్రామంలోని ఇంకుడు గుంతలు, పామ్ పాండ్ లు సిద్ధంగా ఉంచాలని పిలుపు నిచ్చారు.దీంతో భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయని తెలిపారు. ఈ నెల 1వ తేదీన జిల్లా వ్యాప్తంగా 2720 ఇందిరమ్మ ఇండ్లకు గృహ ప్రవేశాలు చేశామని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయడంలో రాష్ట్రంలో జిల్లా రెండో స్థానంలో ఉందని వెల్లడించారు.కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్పుద్దీన్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, ఉద్యానవన శాఖ అధికారి శరత్, డిప్యూటీ తహసీల్దార్ మురళీకృష్ణ, సర్పంచ్ జ్యోతి, మిషన్ భగీరథ, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే బ్రిడ్జ్ పనుల పేరిట పేదల ఇళ్ల కూల్చివేత

**నిడమానూరులో తీవ్ర ఉద్రిక్తత.. దిక్కుతోచని స్థితిలో బాధితులు**



కృష్ణా జిల్లా-గన్నవరం(వాయిస్ టుడే): గన్నవరం నియోజకవర్గం, విజయవాడ రూరల్ మండలం నిడమానూరు గ్రామంలో శనివారం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. గ్రామంలో కొత్తగా చేపట్టబోతున్న రైల్వే వంతెన (బ్రిడ్జ్) నిర్మాణ పనుల కోసం అధికారులు భారీ పోలీస్ బందోబస్తు, జెసిబి (జెసిబి) లతో తరలివచ్చి పేదల ఇళ్లను కూల్చివేయడానికి సిద్ధపడ్డారు. ఎటువంటి ముందస్తు నోటీసులు లేకుండా, ప్రత్యామ్నాయ వసతి చూపకుండా ఇళ్లను పీకేస్తుండటంతో బాధితులు ఏం చేయాలో తెలియక దిక్కుతోచని స్థితిలో కన్నీరుమున్నీర వుతున్నారు.తమ జీవితకాల కష్టాన్ని కళ్లముందే కూల్చివేస్తుంటే తట్టుకోలేకపోయిన స్థానిక గ్రామ ప్రజలు, బాధితులు జెసిబిలను అడ్డుకుని అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిలువ నీడ లేకుండా రోడ్డున పడేస్తే తాము ఎక్కడికి వెళ్లాలని అధికారులను నిలదీశారు.ఈ క్రమంలో స్థానిక గ్రామ నాయకులు రంగంలోకి దిగి అధికారులతో చర్చలు జరుపుతున్నారు. పేదలకు న్యాయమైన నష్టపరిహారం, ప్రత్యామ్నాయ పునరావాస స్థలాలు కేటాయించిన తర్వాతే పనులు ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నారు. ఘటనా స్థలంలో ఇం కా చర్చలు కొనసాగుతుండటంతో నిడమానూరులో ఉత్కంఠ భరిత వాతావరణం నెలకొంది.



## అటవీ శాఖ ఆధ్వర్యంలో పక్షుల వీక్షణ

కరీంనగర్,జూన్ 06(వాయిస్ టుడే):: ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఆటవిశాఖ అధికారి ఎస్ సత్యనారాయణ ఆధ్వర్యంలో చింతకుంట లోయర్ మానేరు డ్యాం పరిసరాల ప్రాంతంలో పక్షుల పరిశీలన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి ప్రేమికులు మరియు పక్షుల వీక్షకులు సందడి చేశారు.ఒక్క రోజున్నే 43 రకాల పక్షులను గుర్తించినట్లు తెలిపారు.ఆధునిక కెమెరాలు బైనాక్యులర్లతో పక్షుల కదలికలను రికార్డు చేశారు ఈ కార్యక్రమం బర్డింగ్ కమ్యూనిటీ కరీంనగర్ వారి సహాయ సహకారాలతో విజయవంతం అయిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆటవిశాఖ అధికారిఎస్ సత్యనారాయణ, కరీంనగర్ అటవీ క్షేత్రాధికారి ఎస్ కే షౌకత్ హుస్సైన్,హుజురాబాద్ అటవీ క్షేత్రాధికారి బి.లత,పక్షుల ప్రేమికులు గంగాధర్,మధు, సంధ్య మరియు అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధినీ ఓర్చుకోలేక పోతున్నారు

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కృషితోనే కరీంనగర్ జగిత్యాల నేషనల్ హైవే**

గంగాధర,జూన్ 06(వాయిస్ టుడే): జగిత్యాల కరీంనగర్ జాతీయ రహదారి నిర్మాణం బండి సంజయ్ కుమార్ వల్లే సాధ్యమయ్యిందని చొప్పదండి బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్ కుమార్ అన్నారు. ప్రధాని మోదీ,కేంద్ర మంత్రి బండి సంజయ్ చిత్రపటాలకు కొడిమ్యాల మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిగా బిజెపి చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ జగిత్యాల కరీంనగర్ జాతీయ రహదారిని 4 వరుసలుగా విస్తరించేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడాన్ని,కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ రహదారి నిర్మాణం కోసం చేసిన కృషిని బిఆర్ఎస్ నేతలు,మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ జీర్ణించుకోలేని స్థితిలో ఉన్నారని,అందుకే ఆయన అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని, సుంకే రవిశంకర్ చేసిన వ్యాఖ్య లను బిజెపి పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పేరుక శ్రవణ్ కుమార్ అన్నారు.కరీంనగర్ జగిత్యాల రహదారి అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో బండి సంజయ్ కుమార్ పని చేసి, కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి రహదారి నిర్మాణం చేపించడానికి నిధులు మంజూరు చేయిస్తే జీర్ణించుకోలేని స్థితిలో బిఆర్ఎస్ నేతలు ఉన్నందుకు సిగ్గుపడాలన్నారు.ఈ రహదారి వల్ల ఉమ్మడి కరీంనగర్ జిల్లా వాసులకు ఎంతో ఉపయుక్తమని అన్నారు.



## డివిజన్ స్థాయి సభల్లో ప్రజల సమస్యలు తీర్చాలి

**డిప్యూటీ మేయర్ సునీల్ రావు**

కరీంనగర్, జూన్ 06(వాయిస్ టుడే); నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డివిజన్ స్థాయి సభల్లో ప్రజలు తమ సమస్యలు అధికారులకు తెలిపాలని డిప్యూటీ మేయర్ సునీల్ రావు ప్రజలకు సూచించారు.లక్ష్మీ నగర్ లోని కే.ఈ.ఎస్ గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక ప్రత్యేక వార్డుల సభ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ మరియు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు,సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్,మున్సిపల్ కార్పొరేటర్లు,మున్సిపల్ అధికారులు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి చదరంగం పోటీలకు జీనియస్ చెస్ అకాడమీ క్రీడాకారులు

కరీంనగర్,జూన్ 06(వాయిస్ టుడే): భగత్ నగర్ లోని చైతన్య యూత్ క్లబ్ లో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా అండర్ 9 చదరంగం పోటీలలో జీనియస్ చెస్ అకాడమీ క్రీడాకారులు బాలికల విభాగంలో ఎం.సాన్విత, జీ.తాన్వి,ఎన్ .సాన్విత,ఎల్ అద్వైత బాలుర విభాగంలో హీమాన్స్ రావు, కె.స్నితిక్ రెడ్డి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు.ఎంపికైన క్రీడాకారులను జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య అకాడమీ డైరెక్టర్ సీనియర్ కోచ్ కంకటి అనూప్ కుమార్ అభినందించారు.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో కూడా గెలుపొంది జాతీయస్థాయికి ఎంపిక కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.గెలుపొందిన క్రీడాకారులు ఈనెల 14 నుండి 16 వరకు హైదరాబాదు ఎల్బీ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి చరంగం పోటీల్లో ఆడనున్నారు.ఈ కార్యక్రమంలో డెమొక్రటిక్ చెస్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శులు కంకటి సృజన కుమార్,తాటిపల్లి సతీష్ బాబు,కోచ్ అభిరాం పాల్గొన్నారు

# బాలబాలికల సంరక్షణ మనందరి సమిష్టి బాధ్యత

**మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**

**మహిళలు,బాలికల భద్రతకు కృషి**

**పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం**




మానకొండూర్, జూన్ 06(వాయిస్ టుడే):బాలబాలికల సంరక్షణ మనందరి సమిష్టి బాధ్యత కావాలని మానకొండూర్ ఎమ్మెల్యే,టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు.మానకొండూర్ మండల కేంద్రంలోని కేఎస్ కన్వెన్షన్ లో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో బాల పంచాయతీపై నిర్వహించిన అవగాహన సదస్సును ఆయన ప్రారంభించారు. అనంతరం హ్యాండ్ బుక్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ, వారి భద్రత, సమగ్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతంగా వ్యవహరించాలన్నారు.పిల్లలపై జరుగుతున్న వివిధ రకాల దౌర్జన్యాలు,బాల కార్మిక వ్యవస్థ,బాల్య వివాహాలు, ఆన్‌లైన్ వేధింపులు వంటి సమస్యలను అరికట్టేందుకు ప్రభుత్వం,పోలీసు శాఖ, విద్యాసంస్థలు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.పిల్లల హక్కులపై అవగాహన పెంపొందించడం ద్వారా వారి భవిష్యత్తును మరింత సురక్షితంగా తీర్చిదిద్దవచ్చని ఆయన పేర్కొన్నారు.ప్రతి గ్రామంలో,ప్రతి పాఠశాలలో బాలల సమస్యలను గుర్తించి,వెంటనే పరిష్కరించే వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. బాలల అభిప్రాయాలకు విలువనిస్తూ,వారి ఆలోచనలకు వేదిక కల్పించేందుకు బాల పంచాయతీలు ఎంతో ఉపయోగ పడతాయని అన్నారు. బాలల హక్కుల పరిరక్షణకు,వారిలో నాయకత్వ వికాసానికి ఇదొక అద్భుతమైన వేదిక అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా పిల్లలు తమ గ్రామం,పాఠశాల, కుటుంబం,సమాజ పరమైన సమస్యలను స్వయంగా గుర్తించడమే కాకుండా ఆయా సమస్యలపై చర్చించి పరిష్కారాలను వెతకడం అద్భుతమని ఆయన పేర్కొన్నారు.ఆలోచనా శక్తిని,దృక్పథాన్ని విస్తృతపర్చుకోవడం వారిలో ఆత్మవిశ్వాసం మెండుగా పెరుగుతుందన్నారు. ఆరోగ్యం, విద్య,బాలల రక్షణ వంటి కీలక అంశాలపై పిల్లలు తమ అభిప్రాయాలను ధైర్యంగా వ్యక్తం చేస్తూ గ్రామాభివృద్ధిలో చురుకుగా భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి కోరారు.విద్యతో పాటు నైతిక విలువలు,సామాజిక బాధ్యతలపై కూడా పిల్లలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.తల్లిదండ్రులు పిల్లలతో ఎక్కువ సమయం గడుపుతూ వారి సమస్యలను తెలుసుకోవాలని, సాంకేతికత వినియోగంలో జాగ్రత్తలు పాటించేలా మార్గనిర్దేశం చేయాలని సూచించారు.కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో బాలల హక్కులు,రక్షణ అంశాలపై నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలు అభినందనీయమని ఎమ్మెల్యే కొనియాడారు.కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ మహిళలు,బాలల భద్రత కల్పించడమే తమ బాధ్యత అని,అందుకే జిల్లా పోలీసు శాఖ మహిళలు,బాలికల రక్షణ,భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.జిల్లాలో బాలికలను రక్షించేందుకు వినూత్న కార్యక్రమాలు ఇప్పటికే చపట్టామని, అందులో భాగంగానే 'స్నేహిత'అనే కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని ఆయన చెప్పారు.జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేకంగా 'సీక్రెట్ బాక్స్'లను ఏర్పాటు చేయాలని విద్యాసంస్థల యాజమాన్యాలను ఆదేశించామని సీపీ తెలిపారు.విద్యార్థినులు తమకు ఎదురయ్యే ఎలాంటి సమస్యలనైనా, వేధింపులనైనా ఈ సీక్రెట్ బాక్సుల ద్వారా రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలని,ఈ బాక్సులకు తాళాలు వేసి ఉంచుతామని, వాటి తాళం చెవులు మహిళా కానిస్టేబుళ్ల ఆధీనంలోనే ఉంటాయని,ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. మహిళలు, విద్యార్థినులు ఎలాంటి వేధింపులు ఎదురైనా అధైర్యపడకుండా తక్షణమే షీ టీమ్స్ సేవలను వినియోగించు కోవాలని సీపీ గౌస్ ఆలం సూచించారు. బాధితులు నేరుగా కాకుండా మొబైల్ నంబర్ 8712670759 ద్వారా వాట్సాప్ లేదా కాల్ చేసి ఫిర్యాదు చేస్తే సత్వర చర్యలు తీసుకుంటామని, ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని,అందువల్ల నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చని సీపీ పేర్కొన్నారు.ఈ సదస్సులో జిల్లా అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ ధనలక్ష్మి,చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి పర్వీన్,ఏసీపీ విజయకుమార్, ఇన్స్పెక్టర్లు శ్రీలత,పుల్లయ్య,రమేష్,షీ టీమ్స్,యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ సభ్యులు,మహిళలు, బాలలు పాల్గొన్నారు.



## సునీల్ రావు ఖబర్దార్ నోరు అదుపులో పెట్టుకో

**బిఆర్ఎస్ నాయకులు చల్ల హరిశంకర్**

కరీంనగర్, జూన్ 06(వాయిస్ టుడే): రాజకీయ స్వార్థం కోసం ఏ పార్టీ అధికారం లో ఉంటే ఆ పార్టీలో చేరడం,అలవాటుగా మార్చుకున్న నీచమైన వ్యక్తి మాజీ మేయర్ సునీల్ రావు అని నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరి శంకర్ అన్నారు. కరీంనగర్ నగరంలోని 47వ డివిజన్‌లో గల మీకోసం కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ పైన తీవ్ర విమర్శలు చేశారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ ప్రాజెక్టు మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ కృషి ఫలితమేనని,గతంలో ఇదే విషయాన్ని పలుమార్లు చెప్పి ఇప్పుడు భిన్నంగా మాట్లాడుతున్న సునీల్ రావుది అది నోరా మోరా అని ఘాటుగా విమర్శించారు.కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే తమ వైఖరిని ఎప్పటికప్పుడు మార్చుకుంటున్న ఊసరవెల్లి నాయకుడు అని అన్నారు.కేంద్ర మంత్రి సమక్షంలో కూడా స్మార్ట్ సిటీ విషయంలో వినోద్ కుమార్ పాత్రను ప్రస్తావించిన వీడియోలు ఉన్నాయని. అవి ప్రజలందరికీ తెలుసన్నారు. వ్యక్తిగత రాజకీయ లబ్ధి కోసం తన వైఖరిని మార్చుకుని ఇప్పుడు కేంద్ర మంత్రికి దగ్గర అవడం సిగ్గు చేటు అన్నారు.పార్లమెంట్‌లో కరీంనగర్ అభివృద్ధికి వేల కోట్ల రూపాయలు తీసుకొచ్చామని చెబుతున్న నాయకులు ఆ నిధులు ఎక్కడ ఖర్చు చేశారో ప్రజలకు వివరించాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే దేవాలయాలకు ప్రత్యేక నిధులు, నవోదయ విద్యాలయం,జాతీయ రహదారి పనులు,డంప్ యార్డ్ అభివృద్ధి వంటి అంశాలపై చేసిన హామీల అమలు గురించి ప్రశ్నించారు. కరీంనగర్‌కే కాకుండా ఇతర నగరాలకు కూడా కేంద్ర పథకాల ద్వారా నిధులు వచ్చాయని, వాటిని వ్యక్తిగత ఘనతగా చెప్పుకోవడం సరికాదన్నారు.ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న ఫ్లైఓవర్ నిర్మాణం ఇంకా పూర్తి కాకపోవడం,గ్రామాల్లో తాగునీటి సమస్యలు కొనసాగుతున్నాయన్నారు.కరీంనగర్ అభివృద్ధికి కృషి చేసిన మాజీ ఎంపీ వినోద్ కుమార్,మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగులకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేసారు.తమ పార్టీపై ఆరోపణలు చేస్తే బీఆర్ఎస్ కార్యకర్తలు గట్టిగా ప్రతిస్పందిస్తారని హెచ్చరించారు.గతంలో బండి సంజయ్‌పై చేసిన వ్యాఖ్యలను ఇప్పుడు మరిచిపోయి భిన్నంగా వ్యవహరిస్తున్న నాయకుడు ఎవరైనా ఉంటే అతనే,అవినీతి అనకొండ లఫంగి సునీల్ రావు అని ఘాటుగా విమర్శించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామసభలతో ప్రజా సమస్యలు పరిష్కారం

**పచ్చదనం,పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**కలెక్టర్ చిత్రా మిశ్రా**



కరీంనగర్ రూరల్,జూన్ 06(వాయిస్ టుడే):పచ్చదనం, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామ సభలతో ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు.కొత్తపల్లి మండలం బద్దిపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామసభ నిర్వహించారు.దీనికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొస్తే పరిష్కారమవుతాయని గ్రామస్తులకు సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యత నివ్వాలన్నారు. పైపులైన్ల మరమ్మత్తులు,ఓ నీటి ట్యాంకులను శుభ్రం చేయించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి తొలగించాలన్నారు.ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకుంటూ వర్షపు నీటిని సంరక్షించాలన్నారు. పచ్చదనం,పారిశుద్ధ్యం,తాగునీరు, వైద్యం వంటి వంటి చిన్న అంశాలపై ప్రత్యేక దృష్టి సారించిన గ్రామాలే జాతీయస్థాయిలో అవార్డులు సాధిస్తున్నాయని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు,వసతులను సద్వినియోగం చేసుకొని సుస్థిర అభివృద్ధికి బాటలు వేయాలని సూచించారు.నిబంధనల మేరకు చెత్త నిర్వహణ చేపట్టాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్,బడిబాట గురించి వివరించారు.హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి గ్రామస్తుల సమస్యలు పరిష్కరించాలని కార్యదర్శిని ఆదేశించారు.ఇన్చార్జి ఆర్డీవో వెంకటరెడ్డి మాట్లాడుతూ సర్ లో భాగంగా ఓటరు నమోదు జాబితా,మ్యాపింగ్ ప్రక్రియ గురించి వివరించారు.ఈ సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాస్,ఎంఈఓ ఆనందం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విశ్వాసం,అభివృద్ధి,ప్రజా సంక్షేమం లక్ష్యంగా మోదీ ప్రభుత్వ 12 ఏళ్ల పాలన

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆంటోనీ రెడ్డి**



తిమ్మాపూర్, జూన్ 06(వాయిస్ టుడే): విశ్వాసం, అభివృద్ధి, ప్రజా సంక్షేమం లక్ష్యంగా మోదీ ప్రభుత్వ 12 ఏళ్ల పాలన కొనసాగిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆంటోనీ రెడ్డి అన్నారు.కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని బీజేపీ శ్రేణులు చేపట్టాల్సిన ప్రత్యేక సేవా,ప్రజాహిత కార్యక్రమాల కోసం తిమ్మాపూర్ బిజెపి మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహాత్మా నగర్ లోని శ్రీ తపాల లక్ష్మీనరసింహస్వామి దేవాలయ కళ్యాణమండపంలో మండల బిజెపి ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వ విజయాలు,12 ఏళ్ల ప్రగతినీ వివరించారు.పార్టీ నిర్ణయించిన ప్రచార కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలన్నారు.గడిచిన 12 ఏళ్లలో అవినీతి రహిత పాలన,ఆర్థిక వ్యవస్థ బలోపేతం, ఆయుష్మాన్ భారత్, ఉచిత బియ్యం పంపిణీతో పాటు అనేక సంక్షేమ పథకాలు,చారిత్రక,సాహసోపేత బిల్లులు,అన్ని రంగాలలో దేశం సాధించిన ప్రగతిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్లడానికి ప్రయత్నం చేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణతోనే మానవాళికి భవిష్యత్తు ఉంటుందని, పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తిమ్మాపూర్ బిజెపి మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్ అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం విజయవంతంగా 12 సంవత్సరాల పాలనను పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని అమ్మ పేరుతో ఓ మొక్కను నాటే కార్యక్రమం తిమ్మాపూర్ మండలంలోని అన్ని పోలింగ్ బూత్ కేంద్రాల్లో చేపట్టారు.మహాత్మా నగర్ గ్రామపంచాయతీ పరిధిలో స్థానిక బిజెపి శ్రేణులు చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమంలో చింతం శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తుందన్నారు. గడిచిన 12 ఏళ్ల కాలంలో మోడీ ప్రభుత్వం కేవలం ఆర్థిక,సాంకేతిక రంగాలకే కాకుండా పర్యావరణ రక్షణకు కూడా సమాన ప్రాధాన్యతని చ్చిందన్నారు. పర్యావణ దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా భారీ ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాలకు బిజెపి శ్రీకారం చుట్టిందని,ఆ దిశలోనే'ఏక్ పేడ్ మా కే నామ్' (అమ్మ పేరిట ఒక మొక్క) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడడానికి చేపడుతున్న ఈ మహత్తర కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ తమ తల్లి జ్ఞాపకార్థం,గౌరవార్థం ఒక మొక్కను నాటాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,మండలాధ్యక్షుడు చింతం శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్,గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, బోనాల మోహన్,కోయ్యడ శ్రీనివాసు,ఎర్రోజు లక్ష్మణ్,తమ్మనవేని రాజుయదవ్, బిజెవైయం మండల అధ్యక్షుడు గడ్డం అరుణ్,కానుగంటి మదుకర్ రెడ్డి,బుర్ర శ్రీనివాసు, గడ్డం శ్రీనివాస్ రెడ్డి,రామిడి మహేందర్ రడ్డి,కన్నం సాయి, ఆంజనేయులు,జక్కోజు అనిల్,ఉప్పులేటి జీవన్,ప్రదీప్ రెడ్డి,వేల్పుల ఓదెలు,ఈశ్వర చారి,మల్లేశం,మదుసూదన్ రెడ్డి,వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, బిఎల్ఎ2 ఇన్చార్జులు పాల్గొన్నారు.



## కరీంనగర్ లయన్స్ నేత్ర వైద్యశాలకు మూడు అంతర్జాతీయ ఐఎస్ఓ ధృవపత్రాలు

కరీంనగర్,జూన్ 06(వాయిస్ టుడే): రేకుర్తిలోని లయన్స్ నేత్ర వైద్యశాలకు నాణ్యత, పర్యావరణ పరిరక్షణ మరియు ఇంధన నిర్వహణ రంగాలలో విశిష్ట ప్రతిభ కనబరిచినందుకు అంతర్జాతీయ ప్రమాణాలైన ఐఎస్ఓ 9001:2015 క్వాలిటీ మేనేజ్మెంట్ సిస్టమ్,ఐఎస్ఓ 14001:2015 ఎన్విరాన్మెంటల్ మేనేజ్మెంట్ సిస్టమ్ మరియు ఐఎస్ఓ 50001:2018 ఎనర్జీ మేనేజ్మెంట్ సిస్టమ్ ధృవపత్రాలను పొందింది.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో హాస్పిటల్ చైర్మన్ ఎం. ప్రకాష్ హోల్ల మరియు కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి,హైమ్ ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఆలపాటి శివయ్య చేతుల మీదుగా ఐఎస్ఓ ధృవపత్రాలను స్వీకరించారు.ఈ ధృవపత్రాల ప్రదానం ద్వారా కరీంనగర్ లయన్స్ నేత్ర వైద్యశాల రోగులకు నాణ్యమైన వైద్య సేవలను అందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణ మరియు ఇంధన వినియోగ సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో తమ నిబద్ధతను మరోసారి చాటుకుంది.ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యం వైద్యులను, సిబ్బందిని అభినందించారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఆర్డీవో షర్మిల



కరీంనగర్, జూన్ 06(వాయిస్ టుడే):కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో)గా బాధ్యతలు స్వీకరించిన షర్మిల జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా షర్మిల జిల్లా కలెక్టర్‌కు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా పరిపాలన, రెవెన్యూ శాఖకు సంబంధించిన పలు అంశాలపై కలెక్టర్‌తో చర్చించారు.కాగా షర్మిల కరీంనగర్ ఆర్డీవోగా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమెకు జిల్లా అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## 10వ తేదీలోగా రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ లక్ష్యాన్ని పూర్తి చేయాలి

**అదనపు కలెక్టర్ డా.అశ్విని తానాజీ వాకడే**



కరీంనగర్,జూన్ 06(వాయిస్ టుడే):జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసి,ఈ నెల 10వ తేదీలోగా నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)డా.అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు.అడిషనల్ కలెక్టర్ ఛాంబర్ లో జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు పురోగతిపై వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు.సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.ప్రతి శాఖకు కేటాయించిన సభ్యత్వ లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయడంతో పాటు,సభ్యత్వ నమోదును విస్తృత స్థాయిలో చేపట్టాలని పేర్కొన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ చేపడుతున్న సేవా కార్యక్రమాలను ప్రజలకు వివరించి,ఎక్కువ మందిని సభ్యులుగా చేర్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచేలా అధికారులు కృషి చేయాలని ఆమె కోరారు. సభ్యత్వ నమోదు డ్రైవ్‌ను మరింత వేగవంతం చేసి, లక్ష్య సాధనకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.ఈ సమావేశంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పెండ్యాల కేశవరెడ్డి,డీఐఈవో ఆంజనేయరావు,జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, మెప్మా పీడీ స్వరూపారాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ, విద్యాశాఖ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, కలెక్టరేట్ అధికారులు కాళీచరణ్,మాధవి పాల్గొన్నారు.




## పట్టణ అభివృద్దే లక్ష్యం

**వార్డులలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాము - మున్సిపల్ చైర్మన్, కమిషనర్**

జమ్మికుంట జూన్ 6 (వాయిస్ టుడే): జమ్మికుంట మున్సిపాలిటీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వార్డ్ సభలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ మొలగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ జి. మల్లికార్జున స్వామి వార్డ్ సభల షెడ్యూల్ విడుదల చేసిన విధంగా శనివారం 4, 6, 10, 28, 29 వార్డులలో అభివృద్ధి పనులపై వార్డులలోని ప్రజలకు అవగాహన కల్పించి, వార్డులలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి లు మాట్లాడుతూ వార్డులలో ఉన్న ప్రధాన సమస్యలు ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, జల్ సంచయ్ -- జల్ భాగీదారి కార్యక్రమంలో భాగంగా రైన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు ఏర్పాటు చేయాలని అన్నారు. డ్రైన్ల పూడికతీత, శుభ్రపరిచే పనులు, రుతుపవనాల సన్నద్ధతకు ప్రణాళిక, త్రాగునీటి సరఫరా, నిర్వహణ నీటి నిల్వల నివారణ, పారిశుధ్య చర్యలు, రోడ్ల నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు, నిర్వహణ, మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణకు చేయవలసిన కార్యక్రమాలు, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం నిర్వహించినట్లు వారు తెలిపారు. రానున్న వర్షాకాలం దృష్ట్య వార్డులలో పనులు చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మహమ్మద్ ముంతాజ్ అలీ (జావిద్), ఆర్ ఐ భాస్కర్, శ్రీనివాస్ ఐ రమేష్ లతో పాటు పలు వార్డుల కౌన్సిలర్లు, వార్డు ఆఫీసర్లు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

వాయిస్ ఆఫ్ ప్రజలు
హైదరాబాద్
ఆదివారం 7 జూన్ 2026

## వడదెబ్బతో మిల్లు గుమస్తా మృతి



జమ్మికుంట జూన్ 6 (వాయిస్ టుడే): పట్టణంలో తీవ్ర ఎండల ప్రభావానికి ఓ వ్యక్తి బలి అయ్యాడు. జమ్మికుంట పట్టణం లోని శాలవడకు చెందిన ఆడెపు లక్ష్మణ్ వయసు 45 సంవత్సరాలు అను అతను శనివారం రోజు వడదెబ్బ తగిలి మృతి చెందాడు. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... లక్ష్మణ్ స్థానిక ఒక మిల్లులో గుమస్తాగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కాగా, గత కొన్ని రోజులుగా ఎండలు తీవ్రంగా దంచికొడుతుండటంతో ఆయన వడదెబ్బకు గురయ్యాడు. దీని ప్రభావంతో గత రెండు రోజుల నుండి ఆయన తీవ్రమైన విరేచనాలతో (మోషన్స్) బాధపడ్డాడు. శరీరంలో నీటి శాతం తగ్గిపోవడంతో పరిస్థితి విషమించి ఆయన మృతి చెందాడు. కష్టపడి పనిచేస్తూ కుటుంబాన్ని పోషించే లక్ష్మణ్ అకాల మరణంతో ఆయన కుటుంబంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి.

## తొర్రూరును గంజాయి రహితంగా చేయడమే లక్ష్యం

### గంజాయి టెస్ట్ కిట్లతో తనిఖీలు ముమ్మరం : ఎస్సై మహేందర్ రెడ్డి



తొర్రూరు, జూన్ 6 వాయిస్ టుడే : తొర్రూరు మండలాన్ని గంజాయి రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పోలీసులు ప్రత్యేక చర్యలుచేపట్టారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శబరిష్ ఆదేశాల మేరకుగంజాయి, వినియోగాన్ని గుర్తించేందుకు ప్రత్యేక గంజాయి టెస్ట్ కిట్లను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తొర్రూరు ఎస్సై మహేందర్ రెడ్డి తెలిపారు.ఈసందర్భంగా శనివారం తొర్రూరు పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలోఆయనమాట్లాడుతూ, గంజాయి సేవించిన వ్యక్తులను గుర్తించేందుకు ఈ టెస్ట్ కిట్లు ఉపయోగపడతాయని, గంజాయి వినియోగించిన ఆనవాళ్లను సుదీర్ఘ కాలం వరకు గుర్తించే సామర్థ్యం వీటికిఉందన్నారు. ముఖ్యంగా తొర్రూరు ప్రాంతంలోగంజాయి వినియోగం జరుగుతున్నట్లు అనుమానిస్తున్న ప్రాంతాలపై ప్రత్యేక నిఘాఏర్పాటు చేసినట్లుతెలిపారు. ప్రతిరోజూ తనిఖీలు కొనసాగుతాయని, పరీక్షల్లో గంజాయి వినియోగం నిర్ధారణ అయితే పరిస్థితులను బట్టికౌన్సిలింగ్,నిర్వహించడం లేదా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందనిస్పష్టంచేశారు.యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని,గంజాయివినియోగంవ్యక్తిగతఆరోగ్యంతో పాటు కుటుంబాల భవిష్యత్తుపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలనికోరారు. అదేవిధంగాయువతరహదారిభద్రతానియమాలనుతప్పనిసరిగాపాటించాలని సూచించారు. వాహనాలు నడిపే సమయంలో డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండటంతో పాటు హెల్మెట్ ధరించడం ద్వారా తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని విజ్ఞప్తి చేశారు.తొర్రూరు మండలం మరియు పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించి గంజాయి నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తున్నామని, ప్రజల సహకారంతో తొర్రూరును పూర్తిస్థాయి గంజాయి రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఎస్సై మహేందర్ రెడ్డి తెలిపారు.

## జూన్ 8న ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్‌షిప్ మేళా

### హాజరుకానున్న ప్రముఖ పారిశ్రామిక సంస్థల ప్రతినిధులు



కాజీపేట,వాయిస్ టుడే: హనుమకొండ జిల్లాలోని కాజీపేట,ములుగు రోడ్డులోని ప్రభుత్వ ఐటీఐ/ఏటీసీ కేంద్రంలో ఈ నెల 8వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్‌షిప్ మేళా (పీఎంఎన్ఏఎం) నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ పొన్నాల వేణు తెలిపారు. ఈ మేళాలో ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, మెషినిస్ట్, సీఎన్‌సీ ఆపరేటర్,టర్నర్,ఎలక్ట్రానిక్స్ మెకానిక్ తదితర ట్రేడ్‌లలో ఐటీఐ పూర్తి చేసిన అభ్యర్థులతో పాటు జూలై-2026లో పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులు కూడా పాల్గొనవచ్చని పేర్కొన్నారు. మేళాకు ప్రముఖ పారిశ్రామిక సంస్థల ప్రతినిధులు హాజరుకానుండగా ఎంపికైన అభ్యర్థులకు అప్రెంటిస్‌షిప్ కాలంలో నెలకు సుమారు రూ.14,000 స్టైఫండ్ పాటు అదనపు అలవెన్స్‌లు, వసతి, భోజనం, బీమా వంటి సదుపాయాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. స్టాండర్డ్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్,స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ లిమిటెడ్,ఎస్-2 ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్,స్టాన్‌ఫ్లోరా ప్రైవేట్ లిమిటెడ్, స్టాండ్ పంప్స్ ఇంజినీరింగ్ ఇండస్ట్రీస్,స్టాన్‌వాల్వ్ అండ్ కంట్రోల్స్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు ఎంటిఏఆర్ (బాలానగర్) తదితర సంస్థలు మేళాలో పాల్గొననున్నాయి. అభ్యర్థులు www.apprenticeshipindia.gov.in వెబ్‌సైట్‌లో ముందస్తుగా నమోదు చేసుకొని బయోడేటా(రెస్యూమ్),అప్రెంటిస్‌షిప్ రిజిస్ట్రేషన్ కాపీ,ఎస్ఎస్సీ,ఐటీఐ మెమోలు,ఎన్టీసీ సర్టిఫికెట్,కుల ధ్రువీకరణ పత్రం,రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలతో హాజరుకావాలని ప్రిన్సిపల్ కోరారు.



## ఖమ్మం ఆర్టీసీ డిఎంకు ఎస్ డబ్ల్యూఎఫ్ మెమోరాండం

ఖమ్మం , జూన్ 6 ( వాయిస్ టుడే) : ఖమ్మం డిపోలో కండక్టర్ సర్వీసు లుగా ఉన్న డీలక్స్ బస్సులను వన్ మ్యాన్ సర్వీసులుగా మార్చిన వాటిని కండక్టర్ సర్వీస్ గా నడపాలని,డ్రైవర్ల డ్యూటీ చార్ట్ కౌన్సిలింగ్ తక్షణమే నిర్వహించాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం డిపో కమిటీ డిపో మేనేజర్ ని కలసి మెమోరాండం అందజేయడం జరిగింది.సూర్యాపేట సర్వీసుల ఓవర్ టైమ్ సూర్యాపేట డిపోలో ఇచ్చినట్లుగా 03 గంటల 30 నిమిషాలుగా ఉండాలని,స్పేర్ లో ఉన్నవారికి డ్యూటీ బుకింగ్ లో డ్యూటీ కేటాయించిన తర్వాతే డీడీలు నింపాలని పలు స్థానిక సమస్యలపై మాట్లాడగా డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించారు.డ్రైవర్ల డ్యూటీ చార్టు కౌన్సిలింగ్ నిర్వహిస్తామని,డీలక్స్ బస్సులతో డ్యూటీలు కోల్పోయిన వారికి బుకింగ్ లో ప్రాధాన్యత కల్పిస్తామని,ఉద్యోగులు కూడా సంస్థ ఆదాయం పెంచడానికి కృషి చేయాలని, ప్రయాణికుల నుంచి ఫిర్యాదులు రాకుండా విధులు నిర్వర్తించాలని,విధి నిర్వహణలో ఏ విధమైన సమస్య వచ్చినా వెంటనే తమ దృష్టికి తేవాలని డిఎం సూచించారు. సమస్యల పరిష్కారం పట్ల సానుకూలంగా స్పందించి పరిష్కారానికి హామీ ఇచ్చిన డిపో మేనేజర్ కు యూనియన్ నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రీజియన్ అధ్యక్షులు గుండు మాధవరావు,ప్రచార కార్యదర్శి తోకల బాబు,ఖమ్మం డిపో అధ్యక్ష,కార్యదర్శులు గడ్డ వెంకటయ్య,గుగ్గిళ్ల రోశయ్య,సహాయ కార్యదర్శి గుర్రం రామారావు,ఉపాధ్యక్షులు మద్దెల బాబు సభ్యులు కృష్ణార్జున రావు,ఏఎస్ రావు పాల్గొన్నారు.

# నీట్-2026 పరీక్ష ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి

### రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు




కరీంనగర్, జూన్ 06(వాయిస్ టుడే): రాష్ట్రంలో నీట్-2026 పరీక్ష ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. హైదరాబాద్ నుండి అదనపు డి జి పి మహేష్ భగవత్, పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర,ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సి.పి.లు, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నీట్-2026 పరీక్ష నిర్వహణ ఏర్పాట్లు,వరి ధాన్యం కొనుగోలు,జూన్ 9న సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి సభ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 21వ తేదీన జరగనున్న నీట్-2026 పరీక్షకు 24 పట్టణాలలో 208 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని,72 వేల 956 మంది విద్యార్థులు హాజరు కానున్నారని,ఇందుకు తగిన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయాలని,రాష్ట్ర, జిల్లా సమన్వయ కమిటీలు అందుకు అనుగుణంగా పని చేయాలని తెలిపారు.సోషల్ మీడియాలో వచ్చే వదంతులపై తక్షణమే స్పందించాలని, వదంతులు వ్యాప్తి కాకుండా చూడాలని తెలిపారు.ప్రభుత్వ సంస్థలలో మాత్రమే పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలని,పరీక్ష కేంద్రాలలో సి సి కెమెరాలు ఏర్పాటు చేయాలని, అంతర్జాతీయ యోగా దినోత్సవం దృష్ట్యా పరీక్ష నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు.పరీక్ష రోజున ప్రశ్న పత్రాల తరలింపు, అభ్యర్థుల రిజిస్ట్రేషన్,బయోమెట్రిక్ వెరిఫికేషన్,అభ్యర్థుల తనిఖీ, బందోబస్తు తదితర ఏర్పాట్లను ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేపట్టాలని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 71 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 4 వేల 488 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మూసి వేయడం జరిగిందని తెలిపారు.ఇప్పటి వరకు 10 లక్షల 58 వేల మంది రైతుల ఖాతాలలో 13 వేల 577 కోట్ల రూపాయల కనీస మద్దతు ధర జమ చేయడం జరిగిందని, మిగిలిన ధాన్యాన్ని కూడా త్వరితగతిన కొనుగోలు చేసి కొనుగోలు ప్రక్రియ ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి మండల మహిళా సమాఖ్యకు 1 చొప్పున 553 బస్సులను మంజూరు చేయడం జరిగిందని,ఈ బస్సులను జూన్ 9వ తేదీన సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్స్ లో అందజేస్తున్నారు.



## మాజీ కార్పొరేటర్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా

హనుమకొండ,వాయిస్ టుడే: గ్రేటర్ వరంగల్ 53వ డివిజన్ మాజీ కార్పొరేటర్ సోదా కిరణ్ సతీమణి సోదా శాలిని ఇటీవల మృతిచెందగా శనివారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరకాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా తన ప్రగాఢ సానుభూతి తెలిపిన చల్లా మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మృతికిగల కారణాలను కుటుంబసభ్యులను అడిగి తెలుసుకొని సోదా కిరణ్ కు ధైర్యం చెప్పారు.



## మత్స్యకారుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

ఖమ్మం: కల్లూరు మండలంలోని చంద్రుపట్ల గ్రామంలో నూతన మత్స్యకార పారిశ్రామిక సహకార సంఘంలోని సభ్యులకు గుర్తింపు కార్డులను సత్తుపల్లి ఎమ్మెల్యే డా.దయానంద్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం 46 మంది మత్స్యకారులకు గుర్తింపు కార్డులను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ.. మత్స్యకారుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఆర్థికాభివృద్ధి, జీవనోపాధి మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మత్స్యకార సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్లో ఆరోగ్య రంగానికి ఎక్కువ నిధులు కేటాయించాలి

### నున్నా నాగేశ్వరరావు



ఖమ్మం , జూన్ 6 (వాయిస్ టుడే): ఆరోగ్య సంరక్షణ కోసం డాక్టర్లు ఇచ్చే సలహాలను పాటించి ఆచరణలో పెడితేనే మనిషి జీవనశైలి దృఢంగా వుంటుంది అని ప్రముఖ వ్యాపారవేత్త కాళ్ళ పాపారావు, జూవీ పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపులో భాగంగా మంచికంటి పంక్షన్ హాల్ లో ఉచిత మెడికల్ క్యాంపు విజయవంతంగా జరిగింది. దీఎఖ మరియు జూవీ పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి నెల శనివారం జరుగుతున్న నేపథ్యంలో శనివారం నాలుగు వందల పేషెంట్లకు బిపి, షుగర్, మూర్ఛ పేషెంట్లకు నెలకు సరిపడా మందులు పంపిణీ చేశారు. ప్రముఖ ఛాతీ వైద్య నిపుణులు కాంట్రగడ్డ యమున పలువురు పేషెంట్లకు టెస్ట్ లు ఉచితంగా చేశారు. ఈ సందర్భంగా కాళ్ళ పాపారావు మాట్లాడుతూ ఖమ్మం నగరంలో ప్రతి నెలా పేదలకు ఉపయోగపడే విధంగా ఇలా ప్రతి నెల నెలా మెడికల్ క్యాంపు నిర్వహించడం గొప్ప విషయం అని కొనియాడారు. తమ వ్యాపార సంస్థల నుంచి చాలా సందర్భాల్లో అనేక సేవా కార్యక్రమాల్లో తమ సహకారం అందించామని తెలిపారు. ఈ మెడికల్ క్యాంపు కు కూడా తమ సంస్థ నుంచి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జూవీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ

ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వాలు సవతి తల్లి ప్రేమ చూపుతున్నారు అని ఆరోపించారు. ప్రతి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో ఆరోగ్య రంగానికి నిధులు ఎక్కువ కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీ గా వున్న పోస్ట్ లు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పేద, మధ్య తరగతి ప్రజలు ప్రయివేట్ ఆస్పత్రిలో జాయిన్ అయితే వాళ్ల ఆర్థికంగా చాలా సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది అని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైద్యాన్ని బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్లు సి భారవి, పి సుబ్బారావు, జెట్ల రంగారావు, అడపా జయశ్రీ, వినుషా ఆధ్వర్యంలో ఉచితంగా టెస్ట్ లు అనంతరం మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వై శ్రీనివాసరావు, పి ఝాన్సీ, ఎమ్ సుబ్బారావు , జె వెంకన్న బాబు, పి వాసు, వాసిరెడ్డి వీరభద్రం, పి శివనారాయణ, ౘాఖ అఫ్జల్, ప్రమీల, విజయలక్ష్మి, సీతా రామశేఖరం, మల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌జెండర్ సమాజ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్



హనుమకొండ జిల్లా,వాయిస్ టుడే: హనుమకొండ జిల్లాలో నివసిస్తున్న ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ సభ్యులకు గుర్తింపు,సంక్షేమ పథకాల అందుబాటు మరియు సామాజిక భద్రత కల్పించే ఉద్దేశంతో నిర్వహించిన ట్రాన్స్‌జెండర్ ఐడెంటిటీ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అర్హులైన ట్రాన్స్‌జెండర్ సభ్యులకు గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్ సమాజానికి కూడా సమాజంలోని ఇతరుల మాదిరిగానే సమాన హక్కులు,అవకాశాలు లభించాల్సిన అవసరం ఉందన్నారు. వారికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు,విద్య,ఉపాధి,ఆరోగ్య సేవలు సులభంగా చేరేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీకి సంబంధించిన సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి జిల్లా పరిపాలన ఎల్లప్పుడూ సహకరిస్తుందని హామీ ఇచ్చారు. ట్రాన్స్‌జెండర్ గుర్తింపు కార్డులు వారికి అధికారిక గుర్తింపును కల్పించడంతో పాటు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. రాష్ట్ర సలహాదారుడు ఇ.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ట్రాన్స్‌జెండర్ సమాజ సంక్షేమం కోసం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. ట్రాన్స్‌జెండర్లకు విద్య,ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరికీ సమాన గౌరవం,సమాన అవకాశాలు లభించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ సభ్యులకు రాజకీయ,సామాజిక రంగాలలో ప్రాధాన్యత కల్పిస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీలో కార్యదర్శి పదవి ఇవ్వడం అభినందనీయమని అన్నారు. ఇది ట్రాన్స్‌జెండర్ సమాజానికి మరింత ఆత్మవిశ్వాసాన్ని కల్పించడమే కాకుండా ప్రజా జీవితంలో వారి భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ సభ్యులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యులుగా చేరి సామాజిక సేవా కార్యక్రమాలలో భాగస్వాములు కావడం సంతోషకరమని తెలిపారు. ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ రాష్ట్ర అధ్యక్షురాలు ఓ. లైలా మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్‌ల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు కృతజ్ఞతలు తెలిపారు. గుర్తింపు కార్డుల పంపిణీ ద్వారా కమ్యూనిటీ సభ్యులకు ప్రభుత్వ పథకాల లబ్ధి మరింత సులభంగా అందుతుందని అన్నారు. ట్రాన్స్‌జెండర్‌ల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, సామాజిక సంస్థలు కలిసి పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం మరియు జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి విశ్వజ,ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ రాష్ట్ర అధ్యక్షురాలు ఓరుగంటి లైలా,ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ సభ్యులు రింషా,హనీ,జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది వెంకటరమణ,రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**